జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 15 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## 299 చెరువులకు కృష్ణా జలాలు

- హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి
- సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు కితాబు
- మిగిలిన 218 చెరువులను ఫిబ్రవరిలోగా నీటితో నింపుతాం
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**కర్నూలు**

హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను - మిగతా3లో

## విశాఖలో దేశంలోనే తొలి అతిపెద్ద
# ఏఐ డేటా హబ్

- విశాఖ నుంచే ప్రపంచ దేశాలకు అనుసంధానం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్
- ఏర్పాటుపై ఎక్స్ వేదికగా ప్రకటించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- డేటా సెంటర్ విశాఖకు రావటం గర్వకారణం: సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు, లోకేష్‌కు అభినందల వెల్లువ



**ఢిల్లీ**

దేశంలోనే విశాఖలో తొలి అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటు కాబోతోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐ లాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువు కానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం రానున్న ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ‘ వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయించడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఒక కొత్త - మిగతా3లో



## కదులుతున్న బస్సులో మంటలు

- 12 మంది ప్రయాణికులు సజీవ దహనం..!
- కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి
- కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి.
- దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి



## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?

- ఈడీపై సుప్రీం మరోసారి సీరియస్
- "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా?
- మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా?
- ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా?

## బీజేపీ తొలి జాబితా రెడీ



- అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది
- ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల
- జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది
- ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే

- బీహార్ రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం
- ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచన
- రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు




# ఏఐతో విక్షిత్ భారత్‌కు ముందడుగు



- విక్షిత్ భారత్‌కు విశాఖ గూగుల్ డేటా సెంటర్ గొప్ప ముందడుగు
- యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, మహిళలు విద్యార్థుల జీవితాలను ఏఐ ప్రభావితం చేస్తుంది
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ విక్షిత్ భారత్ కోసం నిరంతరాయంగా చేస్తున్న కృషి
- భారత్‌లో ఏఐ హబ్‌ను నిర్మించడానికి ప్రతి పౌరుడి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ సాంకేతికతను ఉపయోగించుకోవడానికి ఇది మన సమష్టి క్షణం

**అమరావతి**

గమ్యస్థానం నుంచి ‘విక్షిత్ భారత్’కు మార్గం ఇప్పుడు సుగమం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నం 15 బిలియన్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను భారతదేశపు మొట్టమొదటి ఏఐ నగరాన్ని పొందడం గొప్ప ముందడుగని అభివర్ణించారు. ఈ చొరవ అందరికీ ఏఐ శక్తి నిజంగా తెలుస్తుందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, మహిళలు విద్యార్థుల జీవితాలను ఏఐ ప్రభావితం చేస్తుందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విక్షిత్ భారత్ కోసం నిరంతరాయంగా చేస్తున్న కృషి.. ఆయన దార్శనికత సృష్టించిన ప్రపంచ విశ్వాసం ప్రత్యక్ష ఫలితం ఇదని - మిగతా3లో



## 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి

- మోడీతో మాట్లాడిన పిచాయ్
- భారత్ నుంచి ఆసియా దేశాలకు సేవలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి
- గూగుల్ ఏఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి


## ఆ భయంతోనే చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు

- ‘భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా.. నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు
- చంద్రబాబు యాప్ పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా?
- చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు
- సడెన్‌గా ఒకడు ఆఫ్రికానుంచి వస్తాడు, అతనికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం
- ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందో తెలుసేలా చేశాం



**తాడేపల్లి**

నకిలీ మద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు తప్పులు మీద తప్పులు చేస్తూ కూడా అడ్డగోలుగా బుకాయిస్తున్నారని విమర్శించారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులతో సజ్జల సమావేశమయ్యారు. ‘భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా.. నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు. చంద్రబాబు యాప్ పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా..?, చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు. సడెన్‌గా ఒకడు ఆఫ్రికానుంచి వస్తాడు, అతనికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు. అతని వీడియో బయటికి - మిగతా3లో




## కాంగ్రెస్ కూటమికి మజ్లిస్ షాక్

- గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లిస్
- ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి
- ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది

# 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి



**న్యూఢిల్లీ :** విశాఖలో గూగుల్ పెట్టబోయే పెట్టుబడి మరో ఐదు బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకూ పది బిలియన్ డాలర్లను వచ్చే ఐదేళ్లలో పెట్టుబడిగా పెడతారని అనుకున్నారు. కాని అది పదిహేను బిలియన్ డాలర్లకు పెంచినట్లుగా ఒప్పందం సమయంలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. విశాఖ పట్నం ఎఐ హబ్ భారతదేశ డిజిటల్ భవిష్యత్తుకు ల్యాండ్ మార్క్ పెట్టుబడి ఇది అమెరికా వెలుపల మా అతిపెద్ద హబ్‌గా ఉంటుంది, భారత్‌తో పాటు ఆసియా దేశాలకు కూడా సేవలు అందిస్తుంది అని గూగుల్ క్లౌడ్ సిఇఓ థామస్ కురియన్ ప్రకటించారు. ఈ ఒప్పందం తర్వాత గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ట్విట్టర్ లో స్పందించారు. భారత ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాన ని.. విశాఖపట్నంలో మా మొదటి హబ్ ప్రణాళికలు పంచు కున్నానని తెలిపారు. ఇది ల్యాండ్‌మార్క్ డెవలప్‌మెంట్. గిగావాట్ స్థాయి కంప్యూట్ కెపాసిటీ, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, పెద్ద ఎత్తున ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఇది భారతదేశ ఆవిష్కరణలను వేగవంతం చేస్తుందని సుందర్ పిచాయ్ ప్రకటించారు. గూగుల్ ఏఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. భారతీయ సంస్థలు, డెవలపర్లు, యూజర్లకు కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీని అందించి, దేశవ్యాప్తంగా ఆవిష్కరణలు, ఉద్యో గాల సృష్టిని వేగవంతం చేస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతు న్నాయి. విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఈ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ భారతదేశంలోనే అతిపెద్దది. గిగావాట్ స్థాయి కంప్యూటింగ్, ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? మోడల్స్ ట్రైనింగ్, డెవలప్‌మెంట్‌కు అవసరమైన సూపర్ కంప్యూటర్ స్థాయి పవర్. కొత్త అంతర్జాతీయ సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ , గూగుల్ గ్లోబల్ ఫైబర్-ఆప్టిక్ నెట్‌వర్క్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. ఇది డేటా ట్రాన్స్‌ఫర్ స్పీడ్‌ను 100 రెట్లు పెంచుతుంది. పెద్ద ఎత్తున పర్యావరణ స్నేహపూర్వక ఎనర్జీ సోర్సెస్, సోలార్ , విండ్ పవర్‌తో పనిచేస్తుంది. ఇది ఆపరేషన్లకు అవసరమైన భారీ ఎనర్జీని సస్టైనబుల్‌గా అందిస్తుంది. ఈ పెట్టుబడి భారత మిషన్‌కు కీలకం. ప్రొఫెషనల్స్‌కు స్కిల్ డెవలప్‌మెంట్, డిజిటల్ ఎకానమీకి బూస్ట్ ఇస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 1.8 లక్షలకు పైగా ఉద్యోగాలు (డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్) యువతకు లభిస్తాయి. విశాఖపట్నాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చు తుంది. భారతీయ స్టార్టప్‌లు, సంస్థలు గూగుల్ టూల్స్ (జెమిని, వెర్టెక్స్ మోడల్స్)ని ఉపయోగించి, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ వంటి రంగాల్లో ఆవిష్కరణలు చేయవచ్చు. అదాని గ్రూప్ కూడా గూగుల్ తో జత కట్టింది. అదాని గూగుల్ పార్ట్‌నర్‌షిప్‌తో విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ నిర్మిస్తున్నాము. డిమాండ్‌లకు స్పెషల్‌గా డిజైన్ చేసినది అని ప్రకటించారు. భారతీ ఎయిర్‌టెల్ కూడా డేటా సెంటర్ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. ప్రాజెక్ట్ 5 సంవత్సరాల్లో పూర్తవుతుంది. మొదటి ఫేజ్‌లో డేటా సెంటర్ నిర్మాణం, 2026లోపు ఆపరేషన్స్ మొదలవుతాయి. గూగుల్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లు, లోకల్ డెవలపర్ కమ్యూనిటీలకు సపోర్ట్ కూడా భాగమవుతాయి. ఈ పెట్టుబడి గ్లోబల్ టెక్ జెయింట్స్ మధ్య పోటీలో భాగం ? అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ పెంచుతున్నాయి.

**ఏఐ హబ్ అవుతుంది**

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలను ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంతో పాటు, ఆర్థిక వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గూగుల్ తీసుకున్న ఈ నిర్ణయంతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

# బీజేపీ తొలి జాబితా రెడీ



**న్యూఢిల్లీ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల చేసింది. జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది. రత్నేష్ కుష్వాహాకు పాట్నా సాహిబ్ నుండి పోటీ చేసే అవకాశం లభించింది. ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ. మిగిలిన సీట్లకు అభ్యర్థులను రెండవ జాబితాలో ప్రకటిస్తారు.నంద్ కిషోర్ యాదవ్ తో పాటు, మంత్రి మోతీలాల్ ప్రసాద్ టికెట్ ఎన్నికల బరి నుంచి తప్పించారు. రామ్‌సురత్ రాయ్ టికెట్ జెరాయ్‌కు టికెట్ దక్కలేదు. ఎమ్మెల్యే, ఆరోగ్య మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి బరిలోకి దిగుతున్నారు. జెడియు మాజీ ఎంపి సునీల్ కుమార్ పింటు తిరిగి బీజేపీలోకి వచ్చారు. ఆయన సీతామర్హి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నారు తన టికెట్ కట్ అయిన తర్వాత, నంద్ కిషోర్ మాట్లాడుతూ, "నేను బీజేపీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. పార్టీ నాకు చాలా ఇచ్చింది. పార్టీతో నాకు ఎటువంటి ఫిర్యాదులు లేవు. కొత్త తరానికి స్వాగతం." అంటూ పేర్కొన్నారు. "పాట్నా సాహిబ్ అసెంబ్లీ ప్రజలు నన్ను వరుసగా ఏడుసార్లు గెలిపించారు. బీజేపీ అభ్యర్థిగా నాపై చూపిన ఆప్యాయత, ప్రేమను నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని అన్నారు.మరోవైపు, బీజేపీ ఝఝా నుండి అరుణ్ ప్రసాద్‌ను పోటీకి దింపింది. ఈ సీటు ఉపేంద్ర కుష్వాహాకు వెళ్తుందని చర్చ జరిగింది. తారాపూర్ నుండి టికెట్ దక్కించుకున్న తర్వాత, సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ, "2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రకటించిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రధాని మోదీ, సీఎం నితీష్ కుమార్ కృషి, జెడియు ఐక్యత, అందరి కృషి కారణంగా, ప్రతి సీటులో విజయం సాధిస్తాము" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, బీహార్‌లో ఈసారి రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి దశ నవంబర్ 6న, రెండవ దశ నవంబర్ 11న జరుగుతుంది. మొదటి దశకు నామినేషన్ ప్రక్రియ ఆరంభమైంది. అభ్యర్థులు అక్టోబర్ 17 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాంగ్రెస్ కూటమికి మజ్లీస్ షాక్





**పాట్నా :** హార్‌లో మరోసారి కాంగ్రెస్ కూటమికి షాక్ ఇచ్చేందుకు ఎంఐఎం సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లీస్.. ఈ సారి కూడా ఎన్నికల బరిలో నిలిచింది. ఇప్పటికే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 32 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సాధారణంగా ప్రధాన పార్టీలు పాట్నా నుంచి జాబితాలు ప్రకటిస్తుండగా.. ఎంఐఎం ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి ముస్లిం జనాభా అధికంగా ఉన్న కిషన్‌గంజ్‌లోని సింఘియా ప్రాంతంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ జాబితాను ప్రకటించడం గమనార్హం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, జాతీయ ప్రతినిధి ఆదిల్ హుస్సేన్ కలిసి మీడియా ముందు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి. ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది. కిషన్‌గంజ్, కోచాధామన్, బహదూర్‌గంజ్, ఠాకూర్‌గంజ్, అమౌర్, బాయిసీ, కస్బా, బలరాంపూర్, ప్రాణ్‌పూర్, మనిహారి, బరారి, కద్వా, హాట్, అరరియా నియోజకవర్గాలు దీన్ని పరిధిలోకి వస్తాయి. సీమాంచల్‌తో పాటు గయా, దర్భంగా, భాగల్పూర్, సివాన్, గోపాల్‌గంజ్ వంటి ఇతర జిల్లాల్లో కూడా అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే లక్ష్యాన్ని ఎంఐఎం స్పష్టం చేసింది. ఆర్జేడీతో పొత్తు ప్రతిపాదన విఫలం..! పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర రాజకీయాల్లో మూడో ఫ్రంట్‌గా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. సెక్యులర్ ఓట్ల విభజన×× జరగకుండా ఉండేందుకు తాము ఆర్జేడీతో పొత్తుకు ప్రతిపాదనలు పంపించామని.. కానీ వారు స్పందించకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమానత్వం, ప్రాంతీయ సమతుల్యతకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. త్వరలో విడుదల చేసే మిగతా జాబితాలలో మహిళలకు గౌరవప్రదమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని ఇమాన్ హామీ ఇచ్చారు. ఎంఐఎం ఈ నిర్ణయం ద్వారా సీమాంచల్ ప్రాంతాన్ని తమ మద్దతు బేస్‌గా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికల్లో కిషన్‌గంజ్‌లో విజయం సాధించిన ఎంఐఎం, ఈసారి మరిన్ని స్థానాల్లో విజయంపై దృష్టి సారించింది.ఎంఐఎం ఏకపక్ష నిర్ణయం కారణంగా ముస్లిం ఓట్లు చీలిపోయి ఆర్జేడీ ? కాంగ్రెస్ కూటమికి నష్టం జరగడంతో పాటు రాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తొలి జాబితా విడుదల బీహార్ ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

## కదులుతున్న బస్సులో మంటలు



రాజస్థాన్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. దాంతో పది నుంచి 12 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళితే.. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలు, నలుగురు మహిళలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. గాయపడ్డ వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలైన వారిని జోధ్‌పూర్‌కు తరలించారు. కదులుతున్న బస్సులోనే ఒక్కసారిగా పొగలు వచ్చాయి. కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి. సమాచారం మేరకు.. జైసల్మేర్-జోధ్‌పూర్ హైవేలోని థైయత్ గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎప్పటిలాగే మధ్యాహ్నం 3 గంటలకు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు బయలుదేరింది. దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, ప్రయాణికులు తేరుకునే లోపే బస్సంతా మంటలు వ్యాపించాయి. బస్సులో ఉన్న చిక్కుకున్న వారంతా కేకలు వేశారు. పలువురు ప్రయాణికులు కిటికీలు పగులగొట్టి బయటపడ్డారు. చాలా మంది లగేజీ అంతా మంటల్లో కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించి ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, బస్సులో మంటలు వ్యాపించడానికి కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజన్ లేదంటే వైరింగ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదంలో చాలామంది ప్రయాణికు ముఖాలు, చేతులు, కాళ్లు, పలుచోట్ల కాలిన గాయాలయ్యాయి.

## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?



తమిళనాడు మద్యం కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు జరుపుతోన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర పోలీసుల హక్కులు లాగేసుకోవడం లేదా? అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థ సంగతేంటని మరోసారి నిలదీసింది. "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా? మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా? సమాఖ్య వ్యవస్థకు ఏమైంది..? ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా? శాంతి భద్రతలను ఎవరు నియంత్రిస్తారు. గత ఆరేళ్లలో ఈడీకి సంబంధించి ఎన్నో కేసులు చూశాను. మళ్లీ నేనేం చెప్పదలుచుకోలేదు" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. తమిళనాడులో మద్యం రిటైలర్ 'టాస్మాక్'లో అవకతవకలకు సంబంధించి రాష్ట్ర పోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోదాలు జరిపింది. మే నెలలో సంబంధిత అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. చివరకు ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరుకుంది. విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈడీ అన్ని హద్దులు దాటుతోందని, సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని ఆక్షేపించింది. టాస్మాక్‌పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తుపై స్టే విధించగా.. తాజాగా విచారణ పునఃప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి ఈడీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే




బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్కడి రాజకీయ పార్టీలకు కీలక ఆదేశా లు జారీచేసింది. ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకో వాలని సూచించింది. ఈ మేరకు మంగళవారం అన్ని పార్టీలకు మార్గదర్శకాలు ఇచ్చింది. అభ్యర్థులు సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఏదైనా రాజకీయ ప్రకటనలను ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ముందు మీడియా సర్టిఫికేషన్ తీసుకోవడం, మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పత్రం పొందడాన్ని ఈసీ తప్పనిసరి చేసింది. రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ అధికారులు పేర్కొన్నా రు. రాజకీయ ప్రకటనల కోసం ముందస్తు ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 75 రోజులలోపు ప్రచార ఖర్చుల పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు సమర్పించాలని ఈసీ సూచించింది.

# విశాఖలో దేశంలోనే తొలి అతిపెద్ద ఏఐ డేటా హబ్

-మొదటిపేజీ తరువాయి

అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్%-%స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రతీ కుటుంబానికీ దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు' అని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీ స్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో మాట్లాడినట్టు సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ డేటా సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు సరైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారత్ తో పాటు వివిధ దేశాలను అనుసంధానించేందుకు విశాఖలోని డేటా



హబ్ వేదిక అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు , రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఎంపి లుగూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గోన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్ , యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది.

**సీఎం చంద్రబాబు, లోకేష్‌కు అభినందలు వెల్లువ**

ఢిల్లీలో గూగుల్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం అమరావతి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, నేతలు ఘనస్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ నినాదాలతో కూడిన ప్లకార్డులతో నేతలు స్వాగతం పలికారు. ఏపీకి గూగుల్ సంస్థను తీసుకొచ్చేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# 22 ఏ కిందకు ఎకరాల భూమి
# అమ్మకోలేరు.. వాడుకోలేరు

**ఏలూరు :** కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ



భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడిం చారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

**విజయవాడ :** రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికా రుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయట పడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. కాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు.

## ‘ఆ భయంతోనే చంద్రబాబు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు’

-మొదటిపేజీ తరువాయి

వస్తుంది, జోగి రమేష్ పేరు చెబుతాడు.. అతను చెప్పినందుకే చేశానంటాడు, నకిలీ మద్యం కేసులో చంద్రబాబు అడ్డం దొరికారు. ఆ భయంతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాప్‌లు ఉన్నాయని చంద్రబాబే ఒప్పుకున్నారు.. కల్తీ మద్యాన్ని అసలు మద్యంలా చూపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం.. ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందో తెలుసేలా చేశాం. దాని అమ్మకం జరిగితేనే డిస్టిలరీకి డబ్బులు వెళ్ళే విధంగా క్యూఆర్ కోడ్ పెట్టాం. పక్కాగా పకడ్బందీగా లిక్కర్ సేల్స్ జరిగాయి. టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు. 24 గంటలు బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు పెట్టి నకిలీ మద్యం ఏరులై పారిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం. చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం అయ్యేలా యాప్‌ను కూడా సిద్దం చేశాం.. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా పూర్తిస్థాయిలో సిద్దంగా ఉండాలి. పార్టీ కమిటీలు, సంస్థాగత నిర్మాణం విషయంలో పుంగనూరు, మడకశిర నియోజకవర్గాలను మోడల్ గా తీసుకుని ముందుకెళ్ళాలి. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహిస్తే నష్టమని చంద్రబాబు అంటున్నారు పీపీపీలో మెడికల్ కాలేజీలు మంచిదని చెబుతున్నాడు.. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?’ అని సజ్జల ప్రశ్నించారు.

## ఏఐతో విక్షిత్ భారత్‌కు ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్, నాలుగు దశాబ్దాల దార్శనిక అనుభవానికి స్పష్టమైన నిదర్శనమని ప్రశంసిం చారు పవన్ కల్యాణ్. భారత్‌లో ఏఐ హబ్‌ను నిర్మించడానికి ప్రతి పౌరుడి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ సాంకేతికతను ఉపయోగించుకోవడానికి ఇది మన సమష్టి క్షణమని తెలిపారు. ప్రభుత్వంతో పాటు, ఈ కొత్త పురోగతి యుగానికి మనమందరం అవసరమని వివరిం చారు. యువత ఆవిష్కరణలు చేయడం, పరిశోధన చేయడం, పరిశ్రమ స్థాయిని పెంచడం ద్వారా అందరం కలిసి మన భవిష్యత్తును సరికొత్తగా నిర్మించుకుందామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## 299 చెరువులకు కృష్ణా జలాలు

-మొదటిపేజీ తరువాయి

అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాలిటిక్స్‌లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..




**కడప :** ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల.మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి.రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు.వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

# ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమ ప్రాజెక్ట్**
**కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్నాం**
**కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు**
**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఏఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్ కే కాదు యావత్ భారత దేశానికి చారిత్రాత్మకమైందన్నారు. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోందనన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్ లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగిందనన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ లు పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్ కు సేవలు అందించడం మాత్రమే కాదు ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది. విశాఖపట్నంలో ఒక గిగావాట్ హైపర్స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుపై గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గూగుల్ రాకతో ఏఐ సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖపట్నం. రాష్ట్రానికి భారీ ఆదాయం తోపాటు యువతకు 1.88లక్షల ఉద్యోగావకాశాలు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్లో ఏర్పడుతున్న సిటీకి దాదాపు 10 బిలియన్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నంలో నిలవనుంది. రాష్ట్రం ఒక స్వర్గధామంగా మారుతోంది. వైజాగ్ లో 1 గిగావాట్ల సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం, భారతదేశాన్ని డిజిటల్ పవర్ హౌస్ మార్చే దిశగా తొలి అడుగుగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం,ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుంది. సీఎం చంద్రబాబు బ్రాండింగ్, మంత్రి లోకేష్ నిరంతర కృషితో గూగుల్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి విశాఖకు వచ్చేసింది. దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న గ్రేటర్ విశాఖపట్నం ఇప్పుడు ఐటీ, డేటా సిటీ నగరంగా రూపాంతరం కానుంది.

# దృష్టి లేని సమాజాన్ని మార్చుకుందాం

ప్రపంచ మానవ సమాజం యొక్క నైతికత, మానవత, అ సాంస్కృతిక విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేఅది సమాజం దివ్యాంగుల పట్ల చూపించే దృక్పథం ద్వారానేఅ. చూపు లేని వారికి దిశ చూపించే, చీకటిలో వెలుగులు నింపే మనసు కలిగి ఉండడం మానవ సమాజం యొక్క పరిపక్వతకు గుర్తు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అంధుల ఆసరా దినం"గా జరుపుకోవడం కూడా ఈ సార్థకమైన అవగాహనకు ప్రతీక. ఈ దినం కేవలం దృష్టి లేనివారిని స్మరించుకునే కార్యక్రమం మాత్రమే కాదు, సమాజం తన ఆలోచనా దిశను పరిశీలించుకునే ఆత్మ పరిశీలన దినం కూడా. దృష్టి లోప వ్యక్తుల పట్ల అవగాహన, గౌరవం, సమాన హక్కులు కల్పించే కట్టుబాటు మనందరిలో పెరగడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ దినం పుట్టుకకు ప్రేరణగా నిలిచినది ఫ్రాన్స్‌కు చెందిన అంధ విద్యావేత్త లూయి బ్రెయిల్. 1809లో జన్మించిన అతను బాల్యంలో జరిగిన ప్రమాదం వల్ల చూపును కోల్పోయినా, తన జీవితాన్ని చీకటిలో గడపలేదుబీ ఇతరులకు వెలుగు పంచే మార్గం సృష్టించాడు. 1824లో ఆయన రూపొందించిన "బ్రెయిల్ లిపి" ప్రపంచ వ్యాప్తంగా అంధుల విద్యకు కొత్త యుగాన్ని తెచ్చింది. ఈ లిపి ద్వారా అంధులు చదవడం, రాయడం, ఆలోచించడం, సృజన చేయడం సాధ్యమైంది. మానవ జాతికి ఆయన చేసిన ఈ విశిష్ట కృషిని స్మరించేందుకు అక్టోబర్ 15ను అంతర్జాతీయ అంధుల దినంగా గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికల ప్రకారం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4.3 కోట్ల మంది పూర్తిగా దృష్టి కోల్పోయినవారు, మరో 29 కోట్ల మంది కొంతమేర దృష్టి లోపంతో బాధ పడుతున్న వారు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నివసిస్తున్నారు. భారతదేశంలో దృష్టి లోపితుల సంఖ్య సుమారు 1.2 కోట్లకు పైగాగా నమోదైంది. వీరిలో సగానికి పైగా మంది పేదరికం, పోషకాహార లోపం, కంటి సంరక్షణలో నిర్లక్ష్యం, సమయానికి చికిత్స లభించకపోవడం వల్లే చూపును కోల్పోయారు. అంధత్వం అనేది కేవలం శారీరక లోపం కాదుబీ అది సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనానికి ప్రతిబింబం. కాబట్టి సమాజం దీనిని కరుణతో కాదు, బాధ్యతతో చూడాలి. దృష్టి లేని వ్యక్తికి తెల్ల బాస్టన్ అనేది కేవలం దారితప్పకుండా నడిపే పరికరం మాత్రమే కాదుబీ అది ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్యానికి, సమాజంలో తన స్థానాన్ని నిరూపించుకునే గుర్తుకి చిహ్నం. అందుకే ఈ దినాన్ని "వైట్ కేన్ సేఫ్టీ డే"గా కూడా పిలుస్తారు. ఆ తెల్ల కర్రలో అంధుల ఆత్మవిశ్వాసం దాగి ఉందిబీ దానిని గౌరవించడం అంటే వారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అంధుల విద్య, ఉపాధి, పునరావాసం కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1947లో స్థాపితమైన "నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్" అంధ విద్యార్థుల విద్యా హక్కుల కోసం కీలక పాత్ర పోషించింది. అనంతరం "బ్రెయిల్ ప్రెస్", "బ్లైండ్ స్కూల్స్", "వృత్తి శిక్షణా కేంద్రాలు", "బ్రెయిల్ గ్రంథాలయాలు" స్థాపించ బడ్డాయి. 1995లో ప్రభుత్వం ఆమోదించిన సావతీంశీఅం ఎఙష్ట ణఱఖఱాఎఱశ్రీఱఱవం "ూఙ' అంధులు సహా దివ్యాంగులకు సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, సామాజిక రక్షణ హక్కులను కల్పించింది. 2016లో అది విస్తరించి '=అస్త్రప్ట్రం శీట్రావతీంశీఅం ఎఙష్ట ణఱఖఱాఎఱశ్రీఱఱవం "ూఙ' గా మారి మరింత సమగ్ర హక్కులు నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని 41వ మరియు 46వ ఆర్టికల్స్ ప్రకారం దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్రం బాధ్యత వహించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ూఎఎవంంఅఎశ్రీవ ×అఎఖు ఝఎఝూఖుఅస్త్రఅ' ద్వారా రవాణా, రహదారులు, భవనాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు అంధులకు సౌకర్యవంతంగా ఉండేలా మార్పులు జరుగుతున్నాయి. 'ాబస్త్రుఎఖు దీష్ణుతీఫ్ 'ూఎష్ట్రఅఖుఅ' ద్వారా సాంకేతిక సాయ పరికరాలు, డిజిటల్ పాఠ్య పుస్తకాలు, వాయిస్ సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. దృష్టి లేనివారు ప్రతిభ లేనివారు కాదు. వారు చీకటిని ఛేదించే జ్ఞానమయులుగా నిలిచారు. అమెరికాకు చెందిన హెలెన్ కెల్లర్ అంధత్వం, చెవిటితనం, మూగతను అధిగమించి మానవహక్కుల యోధురాలిగా నిలిచింది. స్టీవీ వండర్, రే చార్ల్స్ వంటి సంగీత మేధావులు ప్రపంచాన్ని తమ స్వరంతో కదిలించారు. భారతదేశంలో సురదాస్, గోరఖ్‌పూర్ రామ్‌లాల్ శర్మ, గజల్ గాయకుడు రవి కిరణ్ లాంటి వారు అంధుల ప్రతిభకు నిలువెత్తు ఉదాహరణలు. వారి జీవితం మనకు స్ఫూర్తి, సంకల్ప బలం, ఆత్మవిశ్వాసం నేర్పుతుంది. దృష్టి లోపితుల సమస్యలు కేవలం శారీరక పరిమితి కాదుబీ అవి సామాజిక నిర్మాణంలోని లోపాల ప్రతిఫలాలు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాల కొరత, గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల లేమి, మరియు సమాజం చూపించే దూరదృష్టి లేకపోవడమే వారి అసలైన అంధత్వానికి కారణం. ఈ నేపథ్యంలో దృష్టి లేని వారికి చూపునివ్వడం కంటే చూపు ఉన్నవారికి దృష్టి ఇవ్వడం అత్యవసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రతి ఐదుగురిలో ఒకరు జీవితంలో ఏదో దశలో దృష్టి లోపాన్ని ఎదుర్కొంటారని పేర్కొంది. అందువల్ల కంటి సంరక్షణ, ఆరోగ్య అవగాహన, పోషకాహారంపై శ్రద్ధ, మరియు సమయానికి వైద్య పరీక్షల ద్వారా అంధత్వాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. Vision 2020 - The Right to Sight అనే అంతర్జాతీయ ఉద్యమం ఈ లక్ష్యంతోనే ప్రారంభమైంది. భారత ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై National Programme for Control of Blindnessµ ద్వారా కంటి వ్యాధుల నిరోధక చర్యలను చేపడుతోంది. అంధుల పట్ల సమాజం తన బాధ్యతను గుర్తించాలి. వారిని కరుణతో చూడక, గౌరవంతో ఆహ్వానించాలి. పాఠశాలలు, కార్యాలయాలు, రవాణా వాహనాలు, వెబ్‌సైట్లు అంధులకు సులభ సాధ్యంగా ఉండే విధంగా రూపకల్పన కావాలి. సమాజం వారిని భారంగా కాక, శక్తిగా చూడగలిగితేనే నిజమైన సమానత్వం సాకారమవుతుంది. అక్టోబర్ 15 కేవలం ఒక తేదీ కాదుబీ అది మన అంతరంగంలోని చీకటిని తొలగించే పిలుపు. చూపు లేనివారి జీవితాల్లో వెలుగు తెచ్చేది కళ్ళు కాదు – మన మనసు. మన దృష్టి లోపితుల పట్ల ఉన్న దృష్టికోణం మారితేనే వారికీ, మనకీ వెలుగు ప్రసరిస్తుంది. ఈ దినం మనకు చెబుతుంది – అంధులు దయార్దులు కాదు, దారిచూపే దీపాలు. వారిని అర్థం చేసుకోవడం అంటే మానవత్వాన్ని అర్థం చేసుకోవడం.

## టమోటా రైతులను దగా చేస్తున్న మండీల వ్యాపారులపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి**




**రాయచోటి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులను దగా చేస్తున్న మండీల వ్యాపారులపై అధికారులు విచారించి తగు చర్యలు తీసుకొని టమోటా రైతులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సిపిఐ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండలో గల టమోటా మార్కెట్ యార్డులో మండీల యజమానులు రైతులను దగా చేస్తున్నారని చెప్పారు. రైతులు తాము కష్టపడి పండించిన 100 టమోటా బాక్సులను మార్కెట్ తీసుకెళ్తే అందులో 20 బాక్సులను జాక్పాట్ కింద తీసేయడం జరుగుతోందన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే జరుగుతోందని రైతులు చెప్పడంతో రైతు సంఘం నేతలు అక్కడికి వెళ్లి రైతులను విచారించడం జరిగిందన్నారు. అయితే అక్కడ ఉన్న రైతులు మాట్లాడుతూ ఈరోజు మీ వెంట వస్తే మరుసటి రోజు మా మండిల రావద్దు మీరు ఇష్టానుసారంగా అమ్ముకోండి అని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తారని రైతులు భయపడుతున్నారని ఆయన చెప్పారు. అక్కడ ఉన్న మండి యజమానులు విచారిస్తే ఇక్కడ ఎటువంటి అక్రమాలు జరగలేదని యజమానులు తెలియజేశారన్నారు. గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అప్పట్లో జిల్లా కలెక్టర్ మార్కెంగ్ శాఖ ఏడిని పిలిచి ఆ సమస్యను చూడాలని చెప్పాడన్నారు. అయితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఎటువంటి విచారణ జరపకుండా కాలయాపన చేస్తూ రైతులకు వ్యాపారాలకు మధ్య ఘర్షణలు ఘర్షణలు జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులు జరుగుతున్న అన్యాయంపై ఎటువంటి చర్యలు తీసుకొని మార్కెట్ సెక్రటరీ తో పాటు వ్యవసాయ మార్కెంగ్ శాఖ ఏడి పై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని టమోటా రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోక పోతే అక్కడున్న రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ్ నాయుడు,కౌన్సిల్ సభ్యులు అంజద్ అలీ ఖాన్,రామాపురం మండలం అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,కార్యదర్శి షబ్బీర్ భాష,రామాపురం మండల సిపిఐ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ విశాఖ: ఆంధ్రప్రదేశ్ కు డిజిటల్ శక్తి కేంద్రం



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో గూగుల్ క్లౌడ్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందిందని తెలిపారు .విశాఖలో ఏర్పాటు కాబోతున్న ఏఐ హబ్, సబ్‌సీ కేబుల్ నెట్వర్క్ ద్వారా అంతర్జాతీయ కనెక్టివిటీతో, గూగుల్ సేవలు (సెర్చ్, యూట్యూబ్, జీమెయిల్, క్లౌడ్) విశాఖ నుంచి ప్రపంచానికి అందించబడుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు బలోపేతం అవుతాయని, 2 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి రావడం రాష్ట్రానికి గర్వకారణం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్రానికి వచ్చే దేశ ప్రఖ్యాత సంస్థపై రాజకీయ అడ్డంకులు వేయకూడదు అని, వైసీపీ నేతల నిరసనలు దుర్మార్గంగా ఉన్నాయని పేర్కొన్నారు.

## మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా

'లీడ్ ఇండియా' అంటూ యువతను దేశాభివృద్ధి మహాయ జ్ఞంలో పాలు పంచుకోవాలని పిలుపును ఇచ్చిన మన ప్రియ తమ ఏ. పి. జె. అబ్దుల్ కలాం భరతమాత ముద్దు బిడ్డగా జాతి గౌరవాన్ని అంతర్జాతీయ వేదికల మీద చాటి చెప్పి అనన్య సామాన్యుడు, మేరునగ ధీరుడు, అనితరసాధ్య ఘనుడు. భారత 11వ రాష్ట్రపతిగా (2002-07) విశిష్ట సేవలందించి 'పీపుల్స్ ప్రెసిడెంట్'గా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931న ప్రముఖ దక్షిణ భారత తీర్థ స్థలం రామేశ్వరం పట్టణంలో పేద తమిళ ముస్లిమ్ కుటుంబంలో ఆశియమ్మ - జైనులబ్దీన్ దంపతులకు జన్మించారు. రామేశ్వరంలో పాఠశాల విద్య, తిరుచురాపల్లి సెయింట్ జోసెఫ్ కాలేజీలో భౌతిక శాస్త్రం (1954), మద్రాస్ యంఐటిలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ (1960) పట్టాలు పొందారు. అతి సాధారణ విద్యార్థి దశ నుంచి అసాధారణ మేధావిగా కలాం ఎదిగిన క్రమం విలక్షణం, ఆశ్చర్యకరం. నాలుగు దశాబ్దాల ఉద్యోగపర్వంలో ఏరోస్పేస్ సైంటిస్ట్‌గా, సైన్స్ అడ్మినిస్ట్రేటర్‌గా విలక్షణ సేవలందించే క్రమంలో డిఆర్‌డిఓ (డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలంప్‌మెంట్ ఆర్గనైజేషన్), ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్) సంస్థల్లో పరిపాలనాదక్షుడిగా, మిలటరీ మెసైల్ రూపశిల్పిగా తన సత్తా చాటి 'మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తించబడ్డారు. ప్రధాని ముఖ్య వైజ్ఞానిక శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డిఓ సెక్రటరీగా 1992 నుంచి 1999 వరకు పని చేశారు. స్వావలంబన దిశగా భారతదేశాన్ని న్యూక్లియర్ ఎనర్జీ కలిగిన దేశంగా నిలపటానికి 1998లో పోక్రాన్-? పరీక్షలను పర్యవేక్షించి ప్రజల చేత జేజేలు అందుకున్నారు. భారత వాయు సేనలో ఫైటర్ పైలెట్‌గా పని చేయాలనుకున్న కలాం ఏరోస్పేస్ శాస్త్రజ్ఞుడిగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగారు. ఇంజనీర్, సైంటిస్ట్, రచయిత, ఆచార్యులు, యువత ఆరాధ్య దైవం, ఆదర్శ రాజకీయవేత్త, యువతకు మార్గదర్శిగా బహుముఖీన ప్రతిభ కలిగిన అబ్దుల్ కలాం బోధనలు అనితరసాధ్యాలు. నేను చేయగలననే దృఢ సంకల్పమే విజయాలను అందిస్తుందని, ఎవరి తలరాతను వారే లిఖించుకోవాలని, నిజాయితీగల హృదయంతోనే అసలైన ఆకర్షణీయ వ్యక్తిత్వం వ్యక్తం అవుతుందని బోధనలు చేశారు.

# ఛలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**కుక్కునూరు,ప్రజా జ్యోతి, అక్టోబర్ 14:** ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22 తేదీన జరిగే కేఆర్ పురం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ.కృష్ణచైతన్య కోరారు. మంగళవారం కుక్కునూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు పూరెం. లక్ష్మయ్య అధ్యక్షతన మండల కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణచైతన్య మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్లు గడుస్తున్నా గిరిజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామన్న ప్రభుత్వాల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముప్పై ఏళ్ల నుంచి పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులు,వలస గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలీన మండలాల్లోని గిరిజనులకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ యంత్రాంగం కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, అర్హులైన గిరిజనులు ఉద్యోగాలు కోల్పోతున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలకు వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాగా ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన త్యాగధనులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, పీఠంమెక్కినాక ఒక రకంగా మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను ప్రభుత్వం దగా చేస్తుందని ఆరోపించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ పార్టీ తలపెట్టే ఛలో ఐటీడీఏ కార్యక్రమానికి గిరిజనులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కృష్ణచైతన్య పిలునిచ్చారు .ఈ సమావేశంలో కుక్కునూరు కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య, వరకా. శ్యామల,ఐతా.సురేష్ బాబు, కురాకుల. బాబూరావు, వెంకటాచారి , పాపారావు, రమణయ్య,నగేష్, సోమరాజు, రమేష్,నవీన్, వెంకట్,మారయ్య,ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం కుట్రలు తిప్పికొట్టేలా ప్రొద్దుటూరులో కోటి సంతకాల సేకరణ




**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇవాళ ప్రొద్దుటూరులోని శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని ప్రారంభించిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఈ సందర్భగా రాచమల్లు మాట్లాడుతూ, తమ వంతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి స్వచ్చందంగా సుమారు 70 వేల మంది నుంచి సంతకాలను సేకరించేలా ప్రణాళిక చేసుకున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన ప్రజలు, మునిసిపల్ వైస్ చైర్మన్లు, పలువురు వై.యస్.ఆర్.సి.పి కౌన్సిలర్లు, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి

రైతుల తరపున ఎంపీకి వినతిపత్రం అందించిన ఆర్సిడిఎస్ ప్రతినిధులు




**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** రైతుల వ్యవసాయ పనులను ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేయాలని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, ప్రతినిధులు కలిసి రైతుల తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, రైతులు కూలీలకు వేతనాలు చెల్లించడంలో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయ పనులకు నేరుగా అనుసంధానం చేయడంవల్ల రైతులకు కూలీల పెట్టుబడి భారం గణనీయంగా తగ్గి రైతులకు ఆర్థికంగా కొంత ఊరట పొందుతారన్నారు. దీనివల్ల రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ కూలీలకు కూడా మేలు చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రఘురామిరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎద్దుల అర్జున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి వేముల మండల అధ్యక్షులు నాగేళ్ల సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కృషి స్ఫూర్తిదాయకం బి దేవర మనోహర్



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేస్తూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంలో ముందుండి పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు అందుకోవడం జిల్లాకు స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ వెంకటేశ్వర్ ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం కింద ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత ఊరైన నారావారిపల్లెతో పాటు ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, కేవలం కొద్ది కాలంలోనే 1600 ఇళ్లపై సోలార్ రూఫ్టాప్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా కలెక్టర్ వెంకటేశ్వర్ గారు పరిపాలనా నైపుణ్యాన్ని చాటారని ఆయన పేర్కొన్నారు. అధికారులను సమర్థవంతంగా నడిపిస్తూ, నూతన సాంకేతికతను వినియోగించి, ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను పరిష్కరించడంలో కలెక్టర్ వెంకటేశ్వర్ పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ఇక ఏళ్ల తరబడి పరిష్కారం లభించని శెట్టిపల్లి భూముల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపడం, పలు అభివృద్ధి ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేయించడం, గ్రామీణాభివృద్ధి పథకాలకు గణనీయమైన ప్రోత్సాహం ఇవ్వడం వంటి కార్యక్రమాలతో తిరుపతి జిల్లా పరిపాలనలో కొత్త చరిత్ర సృష్టించారని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సమస్యలకు న్యాయం చేయడంలో ముందు వరుసలో ఉండే కలెక్టర్ వెంకటేశ్వర్ స్కాచ్ అవార్డు అందుకోవడం తిరుపతి ప్రజలకు గౌరవకారణం. హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను" అని దేవర మనోహర్ పేర్కొన్నారు.

## బాపట్లలో రోడ్లపై ఆవుల సంచారంపై మున్సిపల్ కఠిన చర్యలు



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారం అధికంగా ఉండటంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలుగకుండా, పట్టణ పారిశుద్ధ్యాన్ని కాపాడేందుకు ఆవులను రోడ్లపై వదలరాదని మున్సిపాలిటీ ఇప్పటికే మైక్ ప్రకటనలు, కరపత్రాలు, సామాజిక మాధ్యమాల ద్వారా పలుమార్లు సూచించినప్పటికీ, కొంతమంది యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఆవులను రోడ్లపై వదిలిన వారిపై పలు మార్లు నోటీసులు జారీ చేసినా పరిస్థితి మారకపోవడంతో, పట్టణంలో సంచరించే ఆవులను మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ ఆవులను రేపు (అక్టోబర్ 15) గోఆశ్రమానికి తరలించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రజలు సహకరించాలని, రోడ్లపై ఆవులను వదిలిన యజమానులపై అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీరసైనికుల త్యాగానికి నివాళులు అర్పిద్దాం. మాజీ సైనిక సంఘం పిలుపు



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాజస్థాన్లో యుద్ధ విన్యాసాల సందర్భంగా వీరమరణం పొందిన స్వర్గీయ మేజర్ తేజ్ భరద్వాజ్ పార్థీవదేహం మంగళవారం సాయంత్రం గుంటూరుకు చేరుకుంటుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబ శివరావు తెలిపారు.గుంటూరు అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుండి సంగడిగుంట వరకు ర్యాలీ నిర్వహించబడుతుంది. రేపు ఉదయం 9 గంటలకు సైనిక లాంఛనాలతో అంతిమ యాత్ర జరగనుంది. మాజీ సైనికులు భారీగా పాల్గొని నివాళులు అర్పించాలని ఆయన కోరారు.అదే విధంగా బాపట్ల జిల్లా ఆసోదివారిపాలెం గ్రామానికి చెందిన సర్వింగ్ సైనికుడు ఆసోది గోపిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. రేపు ఉదయానికి ఆయన పార్థీవదేహం స్వగ్రామానికి చేరుకోనుందని, మాజీ సైనికులు నివాళులర్పించాలని సంఘం పిలుపునిచ్చింది

## బాపట్లలో అకాల వర్షాలతో నీటమునిగిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి:

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో అకాల వర్షాల కారణంగా నీటమునిగిన గంగపుత్ర కాలనీ, బేతనీ కాలనీ, ప్యాడిసన్ పేట జగనన్న కాలనీలకు తక్షణం మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఈ ప్రాంతాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. వర్షపు నీరు నిలిచి ప్రజలు మోకాళ్ల లోతు నీటిలో జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్గత రోడ్లు, వీధిదీపాలు, త్రాగునీరు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని గంగయ్య విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల అర్జీలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే కాలనీవాసులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించే దిశగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.శరత్, జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, లోకేష్, భాగ్యలక్ష్మి, సల్మా, మునికుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ వైర్లతో ప్రజల ఇక్కట్లు

- స్పందించిన విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్
- వేలాడుతున్న విద్యుత్ వైర్లు తొలగించి నూతన స్తంభం ఏర్పాటు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం ముగోడి గారి వీధిలో ఎన్నో ఏళ్లుగా విద్యుత్ వైర్లు వేలాడుతుండటంతో స్థానికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. గతంలో ఎంత మంది అధికారులకు మొరపెట్టుకున్నా ఏ అధికారి పట్టించుకోలేదు. స్థానికుల సమస్యను వార్డు నెంబర్ దండా మురళీ విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి సిబ్బందితో వేలాడుతూ ఉన్న విద్యుత్ వైర్లు తొలగించి నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు తమ సమస్యకు పరిష్కారం చూపించినందుకు గాను ఏ .ఈ సుధీర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఆడపిల్లల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- డి.ఎం. హెచ్. ఓ డాక్టర్ కె అనిత




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆడపిల్లల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని జిల్లా డి.ఎం. హెచ్. ఓ డాక్టర్ కె అనిత అన్నారు. పొందూరు మండలం లో లు గు కేజీబీలో సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అవమానాలకు గురి అవుతున్న ఆడపిల్లలకు రక్షణ , ధైర్యం కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఆడపిల్లలను ఆదిలోనే అంతం చేయకుండా కాపాడాలన్నారు. లింగ్ నిష్పత్తి అసమానం గా ఉన్న తరుణంలో అఘాయిత్యాలు , అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయనారు. భావి తరాల భవిష్యత్ కొరకు ఆడపిల్లలను ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని , వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు.మహిళా సాధికారత కోసం , మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను తీసుకువచ్చారని , వీటిపైన ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి సిబంది తదితరులు పాల్గొన్నారు

## గల్లంతైన యువకుడి కోసం ముమ్మర గాలింపు చర్యలు

జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల వాడరేవు సముద్రతీరంలో ఆదివారం చోటుచేసుకున్న విషాద ఘటనలో గల్లంతైన కూచిన షారోన్ రాజు ఆచూకీ కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సముద్ర తీరం వద్ద స్వయంగా పర్యవేక్షించారు. రెండు రోజులుగా పోలీస్ విభాగం, మెరైన్, ఫైర్, గజ ఈతగాళ్ల విభాగాలతో సమన్వయం చేసుకుంటూ విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని చెప్పారు. మొత్తం 70 మంది పోలీస్ సిబ్బందిని, 30 మంది మెరైన్ సిబ్బందిని, 20 మంది ఫైర్ సిబ్బందిని, 25 మంది గజ ఈతగాళ్లను బృందాలుగా ఏర్పాటు చేశామని వివరించారు.ఈ చర్యల్లో భాగంగా 9 పడవలతో సముద్రంలో, 6 ఏటీవీ వాహనాలతో పాండురంగాపురం నుండి చిన్నగంజాం వరకు సముద్రతీరంలో గాలింపు జరుగుతోందన్నారు. అదనంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 8 డ్రోన్లు వినియోగిస్తున్నామని, వీటితో పాటు 100 మీటర్ల ఎత్తు నుండి 5 కిలోమీటర్ల దూరం వరకు నిశితంగా పరిశీలించగలిగే ప్రత్యేక డ్రోన్ కూడా వినియోగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.గల్లంతైన షారోన్ రాజు ఆచూకీ త్వరలో లభిస్తుందని, పోలీసులు అన్ని మార్గాల్లో గాలింపు చర్యలను వేగవంతం చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

బాధితులకు చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే వసంత!




**జి.కొండూరు:( అక్టోబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి రికార్డు స్థాయిలో ఆర్థికసాయం అందుతుందన్నారు.అలాగే మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 15 మందికి రూ.21,22,271లు తాజాగా మంజూర య్యాయని ,రెడ్డిగూడెం మండలంలోని ఇద్దరికి రూ.87,462లు, మైలవరం మండలంలోని ముగ్గురికి రూ.6,74,091లు, జి.కొండూరు మండలంలోని నలుగురికి రూ.3,95,081లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఇద్దరికి రూ.1,92,048లు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురికి రూ.7,73,589లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తోందని,వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ, క్వాంటిటీ తో ప్రజలకు ఇంధన సేవలు.





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డీతో కలిసి రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం**

**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** క్వాలిటీ, క్వాంటిటీలో ఎక్కడా రాజీ లేకుండా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ శాఖ నిర్వహణలో పెట్రోల్ స్టేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..
ఇంధన సేవా రంగంలో ప్రజలకు మెరుగైన.సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమలో ఇది మూడవ రెవెన్యూ పెట్రోల్ బంక్ అని, అలాగే జిల్లాలో కూడా మూడు పెట్రోల్ బంక్ లు నిర్వహణలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు పట్టణంలో సీఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్ కూడా క్ స్థాపించడానికి చర్యలు చేపడుతామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగవంతంగా జిఎస్టీ ఆదాయంలో ప్రొద్దుటూరు పట్టణంలో 20% భాగస్వామ్యాన్ని కలిగివుందన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో వినియోగదారులు అధికంగా ఉన్నారని. రెవెన్యూ శాఖ ఆద్వర్యంలో నడిచే ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. భవిష్యత్తులో పొగలేని సిఎన్జీ ఇంధనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకు వచేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తుల ద్వారా ఉత్పత్తయ్యే ఇథనాల్ ను కాలుష్య రహిత ఇందనంగా వినియోగదారులకు అందివ్వడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థల నిర్వహణలో సేవలందించే పెట్రోల్ బ్యాంకుల్లో స్వచ్ఛమైన, నాణ్యమైన, కొలత పరంగా కూడా కచ్చితమైన పరిమాణంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ పెట్రోల్ బంక్ సర్వీసు లాభదాయకంగా జరిగేలా ప్రొద్దుటూరు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ ఆవరణలో "హరిత ప్రొద్దుటూరు" లో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, భారత్ పెట్రోలియం లిమిటెడ్ టెరిటరీ మేనేజర్ (నెల్లూరు) వేణుగోపాల్, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ అధికారులు, భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుత్తి పట్టణం లోని సాయి డిగ్రీ కళాశాల లో జీఎస్టీ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..





**గుత్తి ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు శ్రీ సాయి క్యాంపస్ సీఈఓ శ్రీరాములు , శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, పి ఆర్ ఆర్ ఎంబీఏ కళాశాల డాక్టర్ ప్రసన్నకుమార్ గార్ల ఆధ్వర్యంలో జీఎస్టీ పై కళాశాల నందు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలలో 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది. అనంతరం వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా ఈ జిఎస్టి వ్యాసరచన పోటీలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లు అందించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు స్వరూప, వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం రంగస్వామి రెడ్డి, మస్తాన్ వలి , పి ఈ టి రవికుమార్, యాగంటీశ్వరుడు, రామాంజ నేయులు, చంద్రశేఖర్, సుధాకర్ రెడ్డి , నాగ విశాల, ఆఫ్రిన్ తాజ్, రేష్మ, షాను, కౌసర్, సావిత్రి, సంధ్య, తదితరులు పాల్గొనడం జరిగినది.

# చాగలమర్రి 1,2వ వార్డులో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన టౌన్ కార్యదర్శి యం.ఎస్ అబ్దుల్ రజాక్....





**పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా.........**

**చాగలమర్రి , అక్టోబర్ 14(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు యం.ఎస్ అన్సర్ బాషా , టౌన్ కార్యదర్శి యం.ఎస్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో చిన్నమకానంలోని 1,2వ వార్డ్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలుగా పని చేసిన వారికి ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్కరికి కీలక పదవులు ఇచ్చి గుర్తిస్తారన్నారు.నేను మొదటగా టీడీపీ కార్యకర్తగా ఉండి భూమా యువసేన యూత్ అనే బిరుదు ఇచ్చారు ఇప్పుడు అక్కడి నుంచి నన్ను చాగలమర్రి టౌన్ కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , చాగలమర్రి టీడీపీ పార్టీ టౌన్ కార్యదర్శి యం.ఎస్ అబ్దుల్ రజాక్,మండల నాయకులు యం.ఎస్ అబ్దుల్ ఖాజా రసూల్ , పి.ఎస్ దాబా అధినేత అబ్దుల్ రహీం , భారత్ హెూటల్ అధినేత చాంద్ బాషా , హెూటల్ దాదాపీర్ , రంపంకోత వలి , ఖాదర్ వలి, దొప్పల్లి హుస్సేన్ భాష , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత, పరిశుభ్రత కలిగి ఉండాలి

**-హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి .......**

**అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ రామలింగారెడ్డి......**

**చాగలమర్రి , అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి సూచించారు. మంగళవారం వాసవి జూనియర్ కళాశాలలో హెూగాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే హృదయ శ్వాస కోశ , సిపిఆర్ ద్వారా చాలా మేలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సురేంద్రబాబు కూడా తెలిపారు. సిపిఆర్ గురించి పోటీ పరీక్ష పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఓబులేసు,ఆరోగ్య కార్యకర్తలు గార్లట్, ఆశ కార్యకర్త శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఆచంటలో నకిలీ మద్యం వ్యాపారంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన




**వెస్ట్ గోదావరి జిల్లా అక్టోబర్ 14 ప్రజా జ్యోతి ప్రతినిధి** నకిలీ మద్యం వ్యాపారంపై తీవ్రంగా ఆగ్రహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచంట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తూర్పుపాలెం వైస్సార్సీపీ కార్యాలయం దగ్గర నుంచి ఆచంట ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు చెరుకువాడ రంగనాథ రాజు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేశారు. మండల పార్టీ కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాలయం ను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి



**కుకునూరు,ప్రజా జ్యోతి, అక్టోబర్ 14** :మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మిక పర్యవేక్షణ చేసిన నూతన మండల విద్యాశాఖ అధికారి కృష్ణ ప్రసాద్.విద్యార్థులకు జరిగే ఎఫ్ఏ 2 పరీక్షలు జరుగుతుండగా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు కామన్ పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఈ విద్యా సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుశీల, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, శ్యామల,ప్రసన్న లక్ష్మి నాగలక్ష్మి, మంగతాయారు, గౌసియా,అనూషా విద్యార్థులు ఉన్నారు.

## రాతన కొత్తూరు లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే....



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామ సమీపాన వెలసిన సుంకులమ్మ అమ్మవారిని ఆలూరు వైయస్సార్సీపి ఎమ్మెల్యే విరుపాక్షి దంపతులు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు కోటేశ్వరరావు వైసీపీ నాయకులు ఎద్దులదొడ్డి రామానాయుడు, సుంకన్న రామయ్య,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా అవకతవకలపై సంతకాల సేకరణ



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14** ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు పోలవరం మండలంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజానలా. రామ్మోహన్రావు, ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు పోలవరం నియోజకవర్గం లో ఉండే కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఓటర్ల జాబితా అవకతవకలను ఉద్దేశించి సంతకాల సేకరణ లో పాల్గోవాలని ఆయన తెలియజేశారు. అలాగే పోలవరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచ్చిక సీత, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తోలేటి రఘు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోబ్బన ఆనంద్, చిలకా రాము, తుమ్మరాట నాగు, పోలవరం టౌన్ ప్రెసిడెంట్ దోర్నాల గంగాధర్, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, కొండే చంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** మైదుకూరు మండలం లెక్కలవారి పల్లె గ్రామానికి చెందిన పద్మశ్రీ అనే మహిళ కాన్పు కొరకు ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు చేరగా అక్కడి వైద్యులు ఆమెకు రక్త శాతం తక్కువగా ఉండగా ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసరమని సూచించగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన మంగళవారం స్వయంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# పరమాత్ముని మార్గమే అన్ని సమస్యలకు పరిష్కారం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** పరమాత్ముని ఆజ్ఞలను ప్రవక్త పద్ధతులలో అవలంబించి మనిషి మనశ్శాంతి పొందగలుగుతాడని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మౌలానా అబ్దుల్ వహీద్ నవమని పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మౌలానా అబ్దుల్ వహీద్ నౌమని వేంచేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష నంద్యాల రోడ్డులో గల మక్కా మసీదు నందు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని పలువురు ప్రముఖ ముస్లిం సోదరులు ఆయనను కలిసి తమ సమస్యల పరిష్కారం కోరారు. మనిషి ఎప్పుడైతే ఆ పరమాత్మని ఆజ్ఞలను ప్రవక్త గారి అడుగుజాడల్లో అమలు చేస్తారో అలాంటి చోట శాంతి సుఖాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు తాము తమ కుటుంబాలలో ఉన్నటువంటి బాధలు భయాలను ఆయన ముందర ప్రస్తావించారు. సమస్యలు ఎన్ని ఉన్నా పరిష్కారం ఒకటేనని అది ఆ పరమాత్ముని మార్గమేనని అందుకు అనుసరించాల్సిన జపాలను, పద్ధతులను వారికి వివరించారు. మనిషి అత్యాశకు పోయి స్వార్థంతో ఎదుటివారి కష్టాలను పట్టించుకోకుండా నేను ఒక్కడినే బాగుంటే చాలు అన్న ధోరణి విడవాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న ప్రవక్త గారి ప్రవచనాలను అనుసరించినప్పుడు సమస్యలు వాటికై అవే సమస్య పోతాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి పరోపకారం ఇధం శరీరం అన్న సూక్తిని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖ పుర ప్రముఖులు వలి, షేక్ హర్షద్, అబ్దుల్ ఖాదర్, బాబా షేక్ దస్తగిరి, అమీర్ భాష, గౌస్ పీర్, ఆటో గౌస్, మసీదుల్లా , నాయక్, సిమెంట్ పని మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో పెరుగుతున్న కిడ్నీ బాధితుల సంఖ్య





- డోర్ టు డోర్ ,వాటర్ ట్యాంక్ ను పరిశీలించిన డి.ఎం. హెచ్. ఓ డాక్టర్ కె అనిత
- 15 మంది నమూనాలను పరీక్షించగా కిడ్నీ వ్యాధి బారినపడిన 8 మంది
- విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన డి.ఎం. హెచ్. ఓ

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామాన్ని కిడ్నీ సమస్య వెంటాడుతుంది. రోజురోజుకు ఆ గ్రామంలో కిడ్నీ బాధితుల సమస్య పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా డి.ఎం. హెచ్. ఓ డాక్టర్ కె అనిత మంగళవారం నాడు గ్రామాన్ని సందర్శించారు. డోర్ టు డోర్ వెళ్లి బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి కలుషితం వల్లనే తాము ఈ వ్యాధి బారిన పడుతున్నామని ,గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ను అనంతరం మంచి నీటి వాటర్ ట్యాంకు ను ఆమె పరిశీలించారు. గతంలో గ్రామ సర్పంచ్ పిర్యాదు మేరకు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా తాజాగా 15 మంది నమూనాలను శ్రీకాకుళం రిమ్స్ లో పరీక్షించారు. ఇందులో భాగంగా 15 మందిలో 8 మంది కిడ్నీ వ్యాధి బారిన పడినట్టు నిర్ధారించారు. దీంతో జిల్లా కలెక్టర్ దృష్టికి గ్రామస్తుల సమస్యను ఆమె తీసుకెళ్లారు. కృష్ణాపురం కు ఆనుకుని ఉన్న పరిసర మూడు గ్రామాలను కూడా పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించమని కలెక్టర్ ఆదేశాల జారీ చేశారని ఆమె తెలిపారు. కిడ్నీ వ్యాధి బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస పి. హెచ్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కార్యకర్తలకు శ్రీరామరక్ష డిజిటల్ బుక్

- డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరించిన జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** వైకాపా కార్యకర్తలకు శ్రీరామరక్ష లా ఉండేందుకు డిజిటల్ బుక్ విధానాన్ని వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలులోకి తీసుకువచ్చారని జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి అన్నారు. పొందూరు మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ ( క్యూ ఆర్ ) కోడ్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార బలంతో వైసిపి నాయకులను , కార్యకర్తలను వేధించడం ,అక్రమ కేసులలో ఇరికించడం ,భౌతిక దాడులు ,ఆస్తుల ధ్వంసం చేయడం ,అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. అలాంటి దుశ్చర్యలకు పాల్పడిన నాయకులు , కార్యకర్తలు,అధికారుల పేర్లను డిజిటల్ బుక్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారందరిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి వండాన వెంకట రావు , పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు , గుడ్ల మోహన్ , గొర్లె సూర్యారావు ,బొత్స రమణ , మొకర శంకర రావు , పైడి



నాగభూషణం , బొడ్డేపల్లి ప్రసాద్ , కొంచాడ గిరిబాబు ,కూన రమణమ్మ ,పి అనూరాధ లక్ష్మీ ,అల్లంశెట్టి గిరి , ఇప్పిలి రామారావు ,గొర్లే జమ్మునాయుడు ,రాంబిల్లి అప్పారావు ,కాళ్ల సత్యన్నారాయణ , కిలాన సూర్యారావు , రాజ్ గోపాల్ , మజ్జి సన్యాసి రావు , మొదలవలస పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు అసలు పేరు గౌరీ ఇంటి ఆకు

**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** గోరింటాకు అసలు పేరు గౌరీ ఇంటి ఆకు గౌరీ దేవి బాల్యంలో చెలులతో వనములో ఆడుకుంటున్న సమయంలో రజస్వల అయింది. ఆ రక్తపు చుక్క నెలకు తాకగానే ఓ మొక్క పుట్టింది. ఈ వింతను చెలులు పర్వత రాజుకు చెప్పగా సతీ సమేతంగా చూసేందుకు అక్కడికి వచ్చాడంట అంతలోనే ఆ చెట్టు పెద్దది అయ్యి సాక్షాత్తు నేను పార్వతీదేవి రుధిర అంశతో జన్మించాను. నీవలన లోకానికి ఏం ఉపయోగం కలుగుతుంది. అని అడిగింది అప్పుడు పార్వతీదేవి చిన్నతనపు చాపలాటతో ఆ చెట్టు ఆకు కోసింది అప్పుడు ఆమె చేతివేళ్ళు ఎర్రబారిపోయాయి అయ్యో నా బిడ్డ చెయ్యి కందిపోయింది అనుకునే లోపు పార్వతి దేవి ఏ విధమైన బాధ నాకు కలగలేదు పైగా చాలా అలంకారంగా కనిపిస్తుంది అంది. అప్పుడు పర్వత రాజు ఇకపై స్త్రీ సౌభాగ్య చిహ్నముగా గోరింటాకు మానవ లోకంలో ప్రసిద్ధమవుతుంది అన్నారట. రజస్వల సమయాన ఉద్భవించిన ఈ చెట్టు స్త్రీల గర్భాశయ దోషములను తొలగిస్తుంది. అతి వేడి నీ తొలగించి స్త్రీల ఆరోగ్యము కాపాడుతుంది. తన రంగు వలన చేతులకు కాళ్లకు అందాన్ని ఇచ్చే అలంకార వస్తువుగా వాడబడుతుంది అని ఆశీర్వదించి, అదే ఈ చెట్టు జన్మకు సార్ధకత అని పలకగా గౌరీ తో సహా అందరూ ఆ చెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లు అందముగా తీర్చిదిద్దుకున్నారట. అదే సమయంలో కుంకుమకు ఒక సందేహం వచ్చిందట నుదుటన కూడా ఈ ఆకుతో బొట్టును దిద్దుకుంటారేమో నా ప్రాధాన్యత తగ్గిపోతుందని గౌరీ దేవితో బాధగా చెప్పగా అప్పుడు గౌరీదేవి ఈ ఆకు నుదుట పండదని చెప్పిందట కావాలంటే పెట్టుకుని చూడండి గోరింటాకు నుదుట పండదు ఇక శాస్త్రపరంగా చూస్తే ఈ ఆకు గర్భ దోషాలను తీసివేస్తుంది. అరచేతికి మధ్యలో గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి వాటిలోని అతి ఉష్ణాన్ని లాగివేసి ప్రశాంత పరుస్తుంది. ఈ గోరింటాకు ప్రసవం కాగానే గోరింటాకును ముద్దగా నూరి ఆ బాలింత చేత మింగేస్తే ప్రసవం వలన ఏర్పడే గర్భాశయం బాధలు నయమవుతాయి అంటూ ఇక భర్తకు గోరింటాకుకు కల అనుబంధం గురించి చెప్పాలంటే స్త్రీలలోని హార్మోన్ల పనితీరు చక్కగా ఉన్నందువలన దేహం కూడా చక్కగా సున్నితంగా అందంగా ఉంటుంది అలా నేతగా ఉన్న చేతులకు పెట్టుకున్న గోరింటాకు మరింత అందంగా పండి కనిపిస్తుంది. ఆ పండడం అనేది మగువ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం కదా! అందముగా ఉన్న అమ్మాయికి చక్కని భర్త వస్తాడు. ఆరోగ్యకరమైన దాంపత్యానికి కారణమైన భార్యను ప్రేమిస్తాడు కదా! ఇవన్నీ కూడా మన పెద్దలు ఎంతో దూర దృష్టితో ఆలోచించి చెప్పారు. గోరింటాకును మనమందరం శాస్త్రీయంగా ఆలోచించి ఆదరిస్తే అన్ని విధాల ఆరోగ్యం ఆనందం లభిస్తాయి. నిజానికి ఈ గోరింటాకు సంవత్సరం పొడుగునా దొరుకుతుంది కానీ వేరే అప్పుడు పెట్టుకునే దానికి ఆషాడ మాసంలో పెట్టుకునే దానికి చాలా తేడా ఉంటుంది. కొత్త పెళ్లికూతురు ఈ ఆషాడ మాసంలో అత్తవారింట్లో ఉండకుండా పుట్టింటికి వెళుతుంది. ఆమె పుట్టింట్లో ఉన్నప్పుడు చేతులకు గోరింటాకు పెట్టుకుని ఎర్రగా పండిన చేతులను చూసుకొని భర్తను గుర్తుచేసుకొని మురిసిపోతుంది. చేతుల్లో గోరింటాకు ఎంత ఎర్రగా పండితే అంతా మంచి భర్త లభిస్తాడు. అంత ఎక్కువగా ప్రేమిస్తాడు. ఆనాడు నుండి ఉంది కదా మరొక విషయం ఏమిటంటే ఆషాడ మాసం వర్షాకాలం ఈ కాలంలో తడుస్తూ ఉండటం వలన కాళ్లు పగళ్ళు చర్మవ్యాధులు వస్తాయి. వీటి భారీన నుండి తప్పించుకోవడానికి కూడా గోరింటాకు పెట్టుకుంటారు. గోరింటాకు వలన ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉంటాయి. శరీరంలోకి అతిఉష్టం రాకుండా కాపాడుతుంది. అంతేకాదు ఇంతటి అద్భుతమైన ఆరోగ్యకరమైన మన గోరింటాకును ఈ రోజుల్లో హెన్నాగా కోన్లతో పెడుతున్నారు. కానీ అలా కాకుండా మన పెద్దలు చెప్పినట్టు చెట్టుకు దొరుకుతున్న ఆకులనే తీసుకుని వాళ్లు చెప్పినట్లు నూరుకుని పెట్టుకుంటే ఆ ఔషధ గుణాలు మనకు నూటికి నూరుపాళ్ళు లభిస్తాయి ఇది మన గోరింటాకు కథ.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమెంట్,స్కూటర్, ఏపీ సి ఓ నిత్యవసర సరుకులు మీద సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ సీఈవో ప్రొద్దుటూరు నియోజక స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, జిఎస్టి అధికారులు హనుమంత్,రాజనరసింహా రెడ్డి,రవికృష్ణ,బాబుల్ రెడ్డి ,చక్రా నాయక్,మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల కి ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక.



**రుద్రవరం అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచారు. మంగళవారం ప్రిన్సిపల్ సంగెపునాగేశ్వరరావు మాట్లాడుతూ కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక అయ్యారన్నారు. వీరిలో 2వ సంవత్సరం విద్యార్థిని అయిన బి పూజిత మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం, హృదయ భాను పతకాలను సాధించారన్నారు. ఈ విజయంతో అర్హత సాధించిన క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని పీ డీ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కూడా ప్రదర్శించి అందరూ జాతీయస్థాయికి వెళ్లాలని ఉపాధ్యాయ బృందం, సిబ్బంది వారిని అభినందించారు.

## టీచర్ గా డ్రైవర్ కుమారుడు.......



**చాగలమర్రి , అక్టోబర్ 14(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రిలోని భూమా నగర్ కాలనీకి చెందిన ఎస్. కరీముల్లా కుమారుడు రసూల్ టీచర్ గా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో డీఎస్సీ పరీక్ష రాశారు. మొట్టమొదటి అటెంప్ట్ తోనే గవర్నమెంట్ ఉద్యోగం సాధించాడు. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో 51వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించాడు. పోస్టింగ్ రామిరెడ్డి పల్లె కడప జిల్లాలో విధులు నిర్వర్తన అపాయింట్మెంట్ ఆర్డర్ పొందారు. ఆయనను కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. తాను కష్టపడి చదివి ఫలితాన్ని సాధించాడని పలువురు కాలినివాసులు , బంధువులు తదితరులు అభినందించారు.

## 21 నుంచి మద్దతు ధరతో పత్తి కొనుగోలు:

మార్కెట్ ప్రత్యేక అధికారి చంద్రమౌళి



**ఎమ్మిగనూరు అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** ఈనెల 21వ తేదీ నుంచి ఎమ్మిగనూరులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని మార్కెట్ ప్రత్యేక అధికారి శ్రేణి జి చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటా పొడుగు పింజ రకానికి రూ.8,110, మధ్యస్థ పింజ రకానికి రూ.8,060, పొట్టి పింజ రకానికి రూ.7,710 కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో పండించే పత్తి మధ్యస్థ పింజ రకం కావడంతో క్వింటా రూ.8,060 ధర వర్తిస్తుందన్నారు. తేమ 8 శాతం ఉంటే సీసీఐ వారు కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తారనితెలిపారు. తేమశాతం 8- 12 ఉంటే ఒక్కో శాతానికి రూ.80 మేర తగ్గిస్తారని వివరించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మహాదేవపురంలో వాడవాడలా ఎల్ఈడి వెలుగులు.



**శిరివెళ్ల అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** సర్పంచ్ పెద్ది రమణయ్య శిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవాపురం లో వాడవాడల ఎల్ఈడి విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో పలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి మరమ్మత్తులకు గురైనటువంటి విద్యుత్ బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడి బల్బులు అమర్చినట్లు తెలిపారు. మహదేవపురం గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ పెద్ది రమణయ్య సందర్శించి గ్రామంలోని మౌలిక వసతులతో పాటు వర్షాకాలంలో వీధిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పబ్లిక్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మరమ్మతులకు గురైనటువంటి వాటి స్థానంలో తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుత వర్షాకాలంలో విశసర్పాల సంచారం అధికంగా ఉంటుందన్న ప్రజల అభిప్రాయం మేరకు ఏ కాలనీలో గాని గ్రామంలోని చివరి గడప వరకు గానీ గాఢాంధకారం ఉండకూడదని భావించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టామని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

# గోపవరంలో జీవన ఎరువుల అవగాహన పైన శిక్షణ కార్యక్రమం






**గోపవరం అక్టోబర్14( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్)** మంగళవారం నాడు గోపవరం మండలంలోని రాచాయ పేట రైతు సేవ కేంద్రంలో ఊటుకూరు, కడప వారి ఆధ్వర్యంలో లో జీవనఎరువులపైఅవగాహనకార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఉటుకూరు సమన్వయ కర్త. డా: కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి కోసం విచక్షణ రహితంగా పురుగు మందులు మరియు ఎరువుల వాడకం వలన నేల నిస్సారమై, నీటి, పర్యావరణ కాలుష్యం జరిగి అనేక అనారోగ్యాలకు గురి అవుతున్నారు. కావున ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విదాలయం వారు . వారం రోజుల పాటు 13వ తేది నుంచి 17 వ తేది వరకు.జీవన ఎరువుల అవగాహన వారోత్సవాలు నిర్వహించడం .జరుగుతుందని తెలిపారు.అధిక రసాయన ఎరువులు వాడకం వలన భూమిలోని జీవరాశులలో అతి ముఖ్య సముదాయమైన సూక్ష్మ జీవులపై ప్రభావం ఏర్పడి వాటి సంఖ్య తగ్గుతు ఇవి జరిపే రసాయన చర్యలపై గణనీయమైన మార్పులు సంతరించుకొనుచు భూమికి ఉన్న సహజ గుణాలు మరియు నేల ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీణించుటకు దోహద పడుచున్నది.వ్యవసాయంలో అధిక మొత్తంలో ఈ రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం వలన భూమిలోపల మరియు ఉపరితలం పై ఉన్న పర్యావరణం కాలుష్యం అగుటయేగాక రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుచున్నది. ఈ నేపథ్యంలో మన వ్యవసాయ రంగంలో సమన్వయ సమగ్ర భూసార సంరక్షణ పద్ధతి ఎంతో ముఖ్యమైనదిగా గుర్తించటం జరిగింది. దీనిలో సేంద్రియ ఎరువులు వాడకంతో పాటు జీవన ఎరువుల వాడకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది. జీవన ఎరువులు అనగా భూమిలో ఉన్న సూక్ష్మ జీవులలో మొక్కలకు పోషక పదార్థాలను మరియు పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. ఈ సూక్ష్మ జీవులు పంటకు కావాల్సిన పోషక పదార్థాలను ప్రకృతిలోని సహజసిద్ధమైన వనరుల నుండి అందించే గుణమును కలిగి ఉండును. దానికి అనుగుణమైన మార్పులను భూమిలో కలుగజేయును. జీవన ఎరువులు భూమిలో వేసినప్పుడు వాటిలో ఉన్న సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరిగి మొక్కలు చురుకుగా పెరగడానికి వివిధ పోషకాలతో పాటు అవసరమైరన హార్మోన్లను, విటమిన్లను అందించును. జీవన ఎరువులు సహజ సిద్ధమైనవి. వాటి వలన వాతావరణ కాలుష్యం జరుగదు. పంటకు హాని చేయవు. వీటి వాడకం ద్వారా రసాయన ఎరువుల మోతాదు కొంత మేర తగ్గును. తక్కువ ఖర్చుతో అధిక ఫలితం పొందవచ్చును.వీటిలో ముఖ్యమైనవి (ఎ) నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు1 .రైజోబియం2. అజటోబాక్టర్ 3. అజోస్పైరిల్లమ్ 4. నీలి ఆకుపచ్చ నాచు 5. అజొల్లా – అనాబినా 6. అసిటో బాక్టర్ 7. ఫ్రాంకియా.బి. భాస్వరంను అందించే జీవన ఎరువులు 1. ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ బాక్టీరియా (ఫాస్ఫో బాక్టీరియా)2. ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ పంగై (ఫాస్ఫోఫంగై) జీవన ఎరువు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:1. జీవన ఎరువు ప్యాకెట్ ఎండ వేడి తగలనినీడ ప్రదేశంలో నిల్వచేయవలెను. 2 రైతు వాడే జీవన ఎరువు ప్యాకెట్ పంటకు సరైనదై ఉండవలెను. 3. ఉపయోగించే జీవన ఎరువు ప్యాకెట్పై ఉన్న గడువు తేదీ లోపల మాత్రమే ఉపయోగించవలెను. 4.రసాయనాలతో విత్తన శుద్ధి చేసుకొనేటప్పుడు విధిగా 24–48 గం॥ల వ్యవధి ఉండవలెను.5. రసాయన ఎరువులతో కలిపి జీవన ఎరువులు వాడరాదు.6. సమర్థవంతంగా పనిచేయుటకు నాణ్యతగల కల్చరు వాడుకొ నవలెను.7. పైరుకునిర్దేశించబడిన జీవన ఎరువును పొలములోతగినంత తేమ ఉన్నప్పుడు వాడుకోవలెను.8. సేంద్రియ ఎరువు తో జీవన ఎరువు కలిపిన వెంటనే పంటకు వాడుకోవలెను. 9. జీవన ఎరువులను వాడేప్పుడు లేదా మొదటి సారిగా వినియోగిం చేటపుడు సంబంధిత శాస్త్రవేత్తలనుగాని. వ్యవసాయ అధికారులను గాని సంప్రదిం చి వారి సలహా మేరకు వాడుకోవడం మంచిది.జీవన ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగములు1. వాతావరణ కాలుష్యం ను అరికట్టవచ్చు. 2 వాతావరణం లోను నేలలోని. మొక్కలు తమంత తాము ఉపయోగించుకోలేని పోషకాలను వాటికి అందుబాటులోకి తెచ్చును.3. హార్మోన్లు, విటమిన్లు మొక్కకు లభ్యమైపెరుగుదల వేగంగాను మరియు ఆరోగ్య కరంగా ఉండును. 4. నేల నుండి సంక్రమించే తెగుళ్ళను కొంతమేర అరికట్టవచ్చును 5. నేల భౌతికలక్షణాలు బాగుపడును మరియు భూసారం అభివృద్ధి చెందును, 6. రైతులకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గి లాభాల నిష్పత్తి అధికమగును. 7. రసాయన ఎరువుల దిగుమతికయ్యే విదేశీ మారక ద్రవ్యం ఆదా అగును. 8. సాధారణ దిగుబడులు 10–20 శాతం వరకు పెరుగును. దీనితో పాటు 20–25 శాతం రసాయన ఎరువుల. వాడకాన్ని తగ్గించు కోవచ్చును అనివారన్నారు . ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డా. శిల్పకళా, డా. మహేష్ బాబు, డా. సురేష్కుమార్, గోపవరంమండ ల వ్యవసాయ అధికారి శ్రీ. విజయరావు మరియు రాచయపేట గ్రామ రైతులు పాల్గొన్నారు

# నకిలీ మద్యం లో అసలు దొంగ జోగి రమేష్!

జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ!

కర్మ సిద్ధాంతాన్ని అనుభవించాల్సిందే..!

ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు భారీ ప్లాన్ వేశారు!

జోగి రమేష్ అనే అసాంఘిక శక్తిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలి!

దమ్ముంటే మీ ఇంటి సీసీ టీవీ ఫుటేజ్ బయటపెట్టు!

ఎమ్మెల్యే వసంత!







**జి.కొండూరు:( అక్టోబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత మంగళవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ... నకిలీ ఈ మద్యలో అసలు దొంగ జోగి రమేష్ అని, జగన్మోహన్ రెడ్డి....జోగి రమేష్ కలసి ఆడిన నాటకమే అక్రమ నకిలీ మద్యం వ్యవహారం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని వారిద్దరూ కలసి భారీ ప్లాన్ వేశారని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వంలో జరిగే అభివృద్ధిని చూడలేక వైసీపీ అధినేత, వారి అరాచక మూకలు, ప్రభుత్వంపై కుట్రలకు తెరలేపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో ఆయనకు చెడ్డపేరు తీసుకురావాలని జోగి రమేష్ ఒక అసాంఘిక శక్తి కావాలని ఉద్దేశ్యం పూర్వకంగా కుట్ర పన్నాడన్నారు. జోగి రమేష్ చిన్ననాటి స్నేహితుడు నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు అని,ఇతను ఎప్పటినుంచో లిక్కర్ వ్యాపారంలో వున్నాడన్నారు. అలాగే వీరిద్దరూ కొన్ని దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములని, ములకల చెరువులో నకిలీ మద్యం వెలుగు చూడగానే ప్రభుత్వం,పార్టీ వెంటనే స్పందించి జయచంద్రారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిందని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ఈ వ్యవహారం రక్తి కట్టలేదని, ఇబ్రహీంపట్నంలో గోడాన్లో కూడా మరో నకిలీ మద్యం వ్యవహారం నడిపాడని,అద్దేపల్లి జనార్ధనరావుకు చెందిన ఇబ్రహీంపట్నంలోని ఏ.ఎన్.ఆర్ బార్ ను తొలగించాలని,అక్కడి ప్రజలకు ఇబ్బందిగా ఉందని నేను ఎక్సయిజ్ అధికారులకు 18.10.2024 న లేఖ వ్రాసా అన్నారు.అద్దేపల్లి జనార్ధనరావు సౌత్ ఆఫ్రికా వెళ్లేముందు 23 న రాత్రి 8:30 గంటల సమయంలో ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ నివాసానికి వెళ్లి ఆయన్ని కలసి గంట సేపు మాట్లాడి వెళ్ళాడని,జోగి రమేష్ వ్యవహార శైలి రోజు రోజుకు మారుతూ వస్తోందన్నారు.గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు అతని తీరు మారిందని,నకిలీ మద్యం వ్యవహారంలో జోగి రమేష్ నాటకం ఆడి, అన్ని తానై నడిపించి, ఇందులో నాపై, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ లపై అవాకులు....చవాకులు పేలుతూ బురద జల్లుతున్నాడన్నారు.అలాగే తంబళ్లపల్లెలో కూడా జోగి రమేష్ కు చెందిన సురేష్ అనే వ్యక్తి మద్యం తయారీ గురించి అక్కడి అధికారులకు సమాచారం ఇచ్చాడని, ఇబ్రహీంపట్నంలో కూడా అధికారులు పరిశీలన చేస్తుంటే, అక్కడికి వెళ్లి కూడా జోగి నానా యాగీ చేశాడని, ఒకపక్క రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తూ సీఎం చంద్రబాబు 75 ఏళ్ల వయసులో ఎంతో కష్టపడుతుంటే....ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని జోగి రమేష్ లాంటి వ్యక్తులు ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే వసంత తెలిపారు.జోగి రమేష్ లాంటి నయవంచకులను రాజ ద్రోహం కేసులు పెట్టి, తక్షణమే అరెస్ట్ చేయాలని,ఇది జగన్మోహన్ రెడ్డి, జోగి రమేష్ కలిసి ఆడిన నాటకం అని,అందుకే రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చి నిన్న ఆందోళన కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాగే ప్రతిసారి ఏదోరకంగా ఆందోళనలో అలజడులు సృష్టించడమే వైసీపీ పార్టీ ఎజెండాగా మారిందని,కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు నడిపారని, అలాగే ఇప్పుడు నకిలీ మద్యం డ్రామాను కూడా ప్లాన్ చేశారని,దీన్ని ప్రభుత్వంపై రుద్ది రాజకీయ లబ్ధికి యత్నించారని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే 2019 నుంచి 24 వరకు రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల పాలు చేశాడు....కానీ చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఏపీని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఎక్కడ ఏ రకంగా చనిపోయిన కల్తీమద్యం అంటూ వైసీపీ దుష్ప్రచారం చేసిందని,గత వైసీపీ పాలనలో వెలుగు చూసిన మద్యం కుంభకోణం కేసు నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రభుత్వం నకిలీ మద్యం తయారు చేస్తోందని అసత్య ప్రచారం చేశారన్నారు. అలాగే రాజధాని భూసేకరణను అడ్డుకున్నారని, అమరావతి మునిగి పోతుందని స్వంత పత్రికలో, ఛానెల్లో కథనాలను వండి వార్చారన్నారు. మంత్రి పదవి కోసం దిగజారి చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు దాడికి వెళ్ళిన జోగి రమేష్ ముందు పెట్టి, జగన్మోహన్ రెడ్డి ఈ నాటకానికి తెరతీసాడన్నారు. ఈ నకిలీ అక్రమ మద్యం కేసులో సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను వెలుగులోకి తేవాలని,వెంటనే వారిని అరెస్ట్ చేయాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్ర పన్నిన జోగి రమేష్ పై చర్యలు చేపట్టాలని,జోగి రమేష్, అద్దేపల్లి జనార్దన్ వాట్సప్ చాట్ కూడా బయటకు వచ్చిందని, ఏ దొంగలైనా...ఏదో ఒక పొరపాటుతో దొరికిపోతారని,మరో నాలుగు,ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తుపోయే నిజాలన్నీ బయటకు వస్తాయని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అద్దేపల్లి జనార్దన్ మీ ఇంటికి వచ్చాడా లేదా?అని విలేకరులు ప్రెస్ మీట్ లో అడిగితే జోగి రమేష్ సమాధానం దాట వేశాడని,మీ ఇంటి సీసీ ఫుటేజ్ బయట పెడితే వాస్తవం తెలుస్తుంది కదా..! జోగి రమేష్ లాంటి విద్రోహులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటు లేదని,రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి నీచ రాజకీయాలను, జోగి రమేష్ లాంటి అరాచక వాదులను గుర్తించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు.

## తెలుగు గంగ ఉపకాలవలను పరిశీలిస్తున్న ఇంజనీర్ శిరీష



**రుద్రవరం అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** తెలుగు గంగ ప్రధాన కాలువల కింద ఉన్న ఉపకాలవలను గంగ ఇంజనీర్ శిరీష మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగంగ ప్రధాన కాలువ నుంచి 3500 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తుందన్నారు. నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ఎక్కడైనా కాలువలకు గండ్లు పడ్డాయి లేదా నీరు వృధాగా పోతుందని పరిశీలించడం జరిగిందన్నారు.ఈ నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆమె వెంట తెలుగంగ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా వైద్యం ప్రజల హక్కు

– ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 14 కడప జిల్లా ప్రతినిధి** "ప్రజా వైద్యం – ప్రజల హక్కు" మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం మరియు వైయస్ఆర్ సిపి గ్రామ, వార్డుల కమిటీ ఏర్పాటు విషయం పై.. రెండు ముఖ్య కార్యక్రమాల కార్యాచరణ కోసం మన నియోజకవర్గం లో రెండు సమావేశాలు ఏర్పాటు చేయడమైనది. అందులో భాగం గా 16-10-2025 వ తేదీన అనగా గురువారం ఉదయం 9:00 గంటలకు వైసిపి పార్టీ ఆఫీస్ పక్కన ఉన్న ఆడిటోరియం నందు పులివెందుల మున్సిపాలిటీ ,పులివెందుల మండలం, లింగాల మండలం, తొండూరు మండలం, సింహాద్రిపురం మండలాలకు సంబంధించి మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. కావున మీరు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని కోరుతున్నాను.

## "జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలి...



**"సీతారామపురం అక్టోబర్ 14(ప్రజా జ్యోతి న్యూస్)** సీతారాంపురం మండలం స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి ఆఫీసును జిల్లా అడిషనల్ పిడి స్వరూప్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈకేవైసీ చేయించుకోకపోతే ఆ కార్డు వాడుకలో ఉండదన్నారు. పనికివెళ్లేందుకు అనర్హులుగా మిగులుతారన్నారు.జాబ్ కార్డు కలిగినవారందరూ ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు అంతేకాక.గ్రామాల వారీగా గుర్తించిన పనుల పైన, జరుగుతున్న అభివృద్ధిపైన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులతో సమావేశమైన ఆర్డీఓ గ్లోరియా సమస్యల పరిష్కారానికి భరోసా

న్యాయబద్ధ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలంలోని ఈపురుపాలెం, సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఆర్డీఓ గ్లోరియా, తహసిల్దార్ సలీమా మంగళవారం ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సముద్రంలో కలిసే స్ట్రెట్ కట్ కాలువను పరిశీలించి, కాలువ తీరప్రాంతాల్లో ఏర్పడిన ఇసుక దిబ్బలు, నీటి ప్రవాహం ఆగిపోవడం వలన మత్స్యకారుల వేట కార్యక్రమాలు అంతరాయం కలుగుతున్న అంశాలను పరిశీలించారు. తదుపరి మత్స్యకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, కష్టసుఖాలు తెలుసుకున్నారు.మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ గ్లోరియా హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల సమన్వయంతో తగిన నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, మత్స్యకార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడంలో అధికారుల తక్షణ స్పందన పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## కావలి పట్టణం...ఏడో వార్డుకు వదలని గ్రహణం...!



**కావలి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి మహేష్)** నెల్లూరు జిల్లా,కావలి పట్టణంలోని పాతవూరు దొడ్ల వారి వీధిలో వీడని గ్రహణం...గత కొంతకాలంగా ఎంతో మంది మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిన తీరని సమస్య...ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని పయనిస్తున్న స్థానిక ప్రజలు,పట్టించుకొని అధికారులు మరియు స్థానిక నాయకులు కనీసం ఇప్పటికైన మా సమస్యకు పరిష్కారం చూపండి మహాప్రభు అని వేడుకుంటున్న స్థానిక ప్రజలు,గత కొన్ని రోజులుగా ఇలాంటి సమస్య ఒకటి ఐయుదోవ వార్డులో పట్టి పీడిస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన పట్టించుకొని వైనం...ఇటీవల స్థానిక వార్డు ఇన్చార్జి చిలకపాటి శ్రీనివాసులు చొరవ తీసుకొని సమస్యను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లగా ఆయన వెమ్మటే స్పందించి అధికారులను ఆదేశించగా నిమిషాల వ్యవధిలో సమస్యను మున్సిపల్ అధికారులు పరిష్కరించారు,ఎంతో కాలంగా ఎదురుకుంటున్న ఏడోవ వార్డులోనీ ఈ సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారు...?ఇది అధికారుల మొండి వైఖరిగా చెప్పుకోవాలా...లేక స్థానిక నాయకుల అసమర్థతగా చెప్పుకోవాలో అర్థంకాని స్థితిలో పట్టణ ప్రజలు.

# రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు లబ్ధి కల్పిస్తాం..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ రాష్ట్రంలో బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ లోని గాయత్రీ సభ మంటపం ప్రాంగణంలో మంగళవారం రాత్రి జరిగినశ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆయనను ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిశీలకునిగా నియమించడంతో మంగళ వారం ఆయన ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ గాయత్రి మాత ఆలయం వద్దకు విచ్చేసిన చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ కు వేద పండితుల బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలకగా.. అనంతరం ఆయన శ్రీ గాయత్రి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం గోత్రనామాలతో అర్చన.. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ల పేరుతో అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆళ్లగడ్డలో బ్రాహ్మణ సోదరులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన గురుతర బాధ్యతలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న పథకాలను బ్రాహ్మణ సోదరులు, సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిభగల విద్యార్థుల కోసం భారతీ పథకం, పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు వశిష్ట పథకం, నిరుద్యోగుల స్వయం ఉపాధి కోసం ద్రోణాచార్య, చాణక్య పథకం, పేద బ్రాహ్మణులు అనిపోతే అంత్యక్రియల కోసం గరుడ పథకం వంటి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని చైర్మన్ రాంప్రసాద్ హామీ ఇచ్చారు. వేద పండితులు పాణ్యం దక్షిణామూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్మార్తం, క్రమాంతం పూర్తి చేసుకున్న వేద పండితులకు టీటీడీ పారాయణం కింద లబ్ధి కల్పించాలని చైర్మన్ రాంప్రసాద్ ను కోరారు. ఈ విషయంపై కూడా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి నగర డోణ సుధీర్, ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గేమరాజు గణపతి రావు, కృష్ణమూర్తి, రిటైర్డ్ జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత





**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం**

**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు**

**అక్టోబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. ఈనెల 11న జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని డికెడబ్ల్యు కళాశాల నుంచి కెవిఆర్ పెట్రోలు బంకు మీదుగా కొనసాగిన ర్యాలీలో అధికారులు, అంగన్‌వాడీ, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. బాలికా విద్య లేకుంటే జగతికంతా మిధ్య, రేపటి తరాల ఆశాజ్యోతి ఆడపిల్ల, కూతురు కుటుంబానికి అందమైన కానుక, మానవజాతికి మూలం ఆడపిల్ల, ఆడపిల్లను కాపాడుకుందాం..అందమైన సమాజాన్ని నిర్మించుకుందాం వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఒక ఇంట్లో ఆడబిడ్డ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్ల ఇంటి వెలుగు అని, ఆమె అనుకుంటే ఏదైనా సాధించగలదని, కుటుంబం కోసం ఆమె చేసే త్యాగం మరెవ్వరూ చేయలేరని మహిళల ఔన్నత్యాన్ని, ప్రతిభాపాటవాలను కలెక్టర్ కొనియాడారు. ఆడపిల్లల అభ్యున్నతికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. నేటి పోటీ పరీక్షల్లో కూడా బాలికలు ముందంజలో ఉన్నారన్న కలెక్టర్, బాలికలకు మెరుగైన విద్యను అందిస్తే వారు సమాజానికి విజయాలు అందిస్తారన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలలు, ల్యాబ్‌లలో లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఆడబిడ్డలను అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవడం సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో వారంరోజుల పాటు ప్రజలకు ఆడబిడ్డల గొప్పతనం తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, బాలల సంరక్షణ అధికారి సురేష్, ఇంటర్ మీడియట్ ప్రాంతీయ అధికారి వరప్రసాద్, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి

:-టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి
ఏపీఈడబ్ల్యు ఐడిసి డైరెక్టర్- జి.నాగముని









**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 14** జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి న్యాయవాదుల సమావేశానికి ముఖ్యఅతిథిగా న్యాయవాద విభాగం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్,ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్-జి. నాగముని,కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే యువనాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కర్నూలులో రికార్డ్ డాన్స్ ఏర్పాటు చేస్తామని, ఆ విధంగానే యువగళం పాదయాత్రలో ఎన్నికల హామీలు ఇవ్వడం జరిగిందని, ఆ విధంగానే ఈరోజు వైసిపి న్యాయవాదులు మరికొందరు కూటమి ప్రభుత్వంపై, తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ కోర్టులను , విధులను బహిష్కరిస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని మేము హెచ్చరిస్తున్నాం, ఇటువంటివి మానుకోవాలని సూచించారు.మేము హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ బాబు అదేవిధంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,రాష్ట్ర మంత్రులు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కూడా రాయలసీమలో హైకోర్టు బెంచి పెట్టడానికి రాయలసీమలోని నాలుగు జిల్లాల ప్రజాప్రతినిధులు అందరూ సంతృప్తిగా ఉన్నారన్నారు.కావున ఆదిశగా కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తున్నామని మేము తెలుగుదేశం పార్టీ న్యాయ వాదులుగా తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవిభాగం బడే సాబ్, యనమల రామకృష్ణుడు, మధు, శంకర్ సింగ్, వెంకటేష్ ,ధనారెడ్డి, మరికొంతమంది నాయకులు, న్యాయవాదులు పాల్గొనడం జరిగింది.

## కల్తీ మందులు, విక్రయిస్తే చర్యలు తప్పవు........

పెస్టిసైడ్స్ డీలర్స్ తో మాట్లాడుతున్న ఏవో.........



**చాగలమర్రి,అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** పెస్టిసైడ్స్ డీలర్లు కల్తీ మందులు గాని, కల్తీ విత్తనాలు గాని విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం పెస్టిసైడ్స్ డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. యూరియా అమ్మోనియా తదితర ఎరువులు అధిక ధరలు విక్రయించరాదన్నారు. శనగ రైతులు విత్తనాల కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి సరఫరా అయిన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పెస్టిసైడ్స్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖనిజ సంపద నిధి చట్టబద్ధంగా వినియోగం

కలెక్టర్ వినోద్ కుమార్

**రూ.51.22 కోట్లు నిధి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి**



**బాపట్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ఖనిజ సంపద నిధి (డి ఎం ఎఫ్) చట్టబద్ధంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా ఖనిజ సంపద నిధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ఇప్పటివరకు రూ.51.22 కోట్ల నిధి ఉండగా, మార్చి నాటికి మరో రూ.4 కోట్లు సీనరేజ్ రూపంలో వచ్చే అవకాశముందని తెలిపారు. ఇప్పటికే రూ.48.68 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని, 42 పనులకు అనుమతులు జారీచేసినట్లు వివరించారు.పనులు వివిధ దశల్లో ఉన్నందున నవంబర్ 15వ తేదీ లోపు పూర్తిచేయాలని సూచించారు. నాణ్యత పట్ల రాజీ లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మైన్స్ డిడి రామచంద్ర, కమిటీ సభ్యులైన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జర్నలిస్ట్ క్రికెట్ టీంకు కలెక్టర్ అభినందనలు



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** అనంతపురం అంతర్జాతీయ ఆర్డిటి స్టేడియం వేదికగా అక్టోబర్ 5, 6,7, 8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జేశాప్)ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ -2025 టోర్నీలో తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా జట్టు ఛాంపియన్ గా నిలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అభినందనలు తెలియజేశారు. మంగళవారం జిల్లా క్రికెట్ జట్టు కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్ గా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా జట్టుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కోశాధికారి నరేష్ రెడ్డి, కెప్టెన్ పులుగూరు శ్రీనివాసులు, క్రీడాకారులు కామేశ్వరయ్య, చిన్నబాబు, వెంకటేష్, మనోహర్, జగదీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, ప్రతాప్, నరేష్, మదిఅలగన్, మునిశేఖర్, సతీష్, శ్రీనివాసులు, సాయి తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస సబ్ స్టేషన్ పరిధిలో గల దల్లవలస ఫీడర్ లో ఉన్న ప్రాంతాలకు నేడు బుధవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు ,మండల ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆర్.డి.ఎస్.ఎస్ పనులు చేయుటకు గాను దల్లవలస పీడర్ పరిధిలో గల సింగూరు , మొదలవలస ,నెలిమెట్ట ,బొడ్డేపల్లి , చిన్న బొడ్డేపల్లి తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావునా వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

# ప్రధాని పర్యటనతో ఒరిగేదేమీ లేదు వ్యయం తప్ప


**సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష**



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 14** ప్రధాని నరేంద్ర మోడీ గారి పర్యటనతో కర్నూలు జిల్లా ప్రజలకు ప్రజాధనం వృధా తప్ప ఒరిగేది ఏమీ లేదని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ గురువారం భారత ప్రధాన మంత్రి గారు వస్తున్నారని కర్నూలు జిల్లా వెనక పడిన ప్రాంతం ఫ్యాక్షన్ నుంచి ఇప్పుడిప్పుడే బయట పడుతున్న ప్రాంతం ఒకప్పుడు ఈ రాష్ట్రానికి రాజధానిగా ఉన్న ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన కూడా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ప్రాంతము, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అభివృద్ధికి దూరమై ఇంకా అట్టడుగున దిగజారిన ప్రాంతం కర్నూలు జిల్లా. ఈ ప్రాంతానికి నరేంద్ర మోదీ గారు వస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలను హేచించడం ఎంతవరకు సమంజసమని ఇదే 400 కోట్లు కర్నూలు జిల్లా ప్రాంతానికి వెచ్చిస్తే కర్నూలు జిల్లా ఎంతో అభివృద్ధికి నోచుకుంటుంది కదా నరేంద్ర మోదీ గారిని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ గారు జియస్టి ని పెంచమనింది ఎవరు చెప్పారు జియస్టి ని తగ్గించి సంబరాంలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని చంద్రబాబు నాయుడు గారు ఒక ప్రకటనలో మాట్లాడుతు జియస్టి తగ్గించడం వల్ల 9 వందల కోట్ల రూపాయలు ప్రతి నెల ప్రభుత్వానికి ఆదాయం వచ్చి పడుతుంది అంటే గత 8 సంవత్సరాల నుంచి జియస్టి పెంచినరోజు నుంచి ప్రతి నెల 9 వందల కోట్ల రూపాయలు ప్రజల రక్తం పిండినట్లేనా ఇన్ని రోజులు ప్రజల రక్త మాంసాలు పీల్చి అంబానీ,అదాని అంట కటి వారి అభివృద్ధికి మీరు పాటుపడి, రాష్ట్రానికి మీరు ప్రత్యేక హోదా ఇస్తాననీ శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మీరు మాటిచ్చారే ఆ మాట మర్చి పోయారా అని ప్రశ్నించారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అంటే 11సంవత్సరాల నుండి 22కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని మర్చిపోయారా అమలు కానీ హామీలు ఇచ్చి అందలమెక్కి ప్రజలను మోసం చేస్తూ ఏ మొహం పెట్టుకొని కర్నూలు జిల్లాకి వస్తున్నారని ఈ సందర్భంగా అడుగుతున్నామనీ దయచేసి ప్రధాన మంత్రి గారు ఆలోచించాలి చంద్రబాబు నాయుడు గారు పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అంటున్నారు కర్నూలుకి వస్తే సంబరాలు చేస్తాం అంటున్నారు. సన్మానాలు చేస్తాం అంటున్నారు ప్రధాన మంత్రి గారికి ఏమి అభివృద్ధి చేశారు ఈ రాష్ట్రానికి ఈ కర్నూలుకి ప్రత్యేక హోదా ఇవ్వకపొగ రాష్ట్రాన్ని ఈ జిల్లాని అట్టడుగు స్థాయికి నెట్టింది కాక సంబరాలు చేసుకుంటారా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న యోగ డే అని చెప్పి 3 వందల కోట్ల రూపాయలు వైజాగ్ లో ప్రజాధనాన్ని మంచినీళ్ల లాగా ఖర్చు పెట్టారని నరేంద్ర మోదీ గారు వచ్చినప్పుడు 500 కోట్ల రూపాయలు ఖర్చులు అవసరమా మరి ప్రజల పరిస్థితి ఏంటి ఇది ప్రజల ప్రజల సొమ్ము కాదా మీ సొంత జేబులోంచి ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలకు అడిగే హక్కు లేదా అడిగితే అరెస్టులు జైలుపాలు చేస్తారా కేసులు పెడతారా ఇదెక్కడి న్యాయం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు గారు ఆలోచించాలి మొన్నటి దాక మీరే కదా మోదీ గారు ప్రత్యేక హోదా ఇవ్వడం లేదని మోదీ గారికి వ్యతిరేక సభ నల్ల చొక్కాలు ధరించి నిరసనలు చేశారే మరి ఈరోజు ఏమైందని మోదీ గారి భుజాన మోస్తున్నారనీ దయచేసి ఆలోచించండి ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాలేదు వేదవతి, గుండ్రవుల ప్రాజెక్టులు పూర్తతే ఈ జిల్లా సస్య శ్యామలం కాదా రైతులకు మేలు జరగదా ఇవి ఆలోచించరా పర్యటనకు 8 వేల పోలీసులు, రాష్ట్ర యంత్రంగం, దేశ యంత్రంగము, నీళ్ల లాగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. రాష్ట్ర యంత్రాంగం మొత్తం ఇక్కడే ఉంది కర్నూలులో మొత్తం మినిస్టర్లు,ఐ ఏయస్ లు, ఐపియస్ లను ఇంత మందిని ఇబ్బంది పెట్టడం అవసరమా ఇంత డబ్బు ఖర్చు పెట్టడం అవసరమా దీని వల్ల ఒరిగేదేమీ లేదని దయచేసి ఆలోచించమని మోదీ గారిని ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు గారిని పవన్ కళ్యాణ్ గారిని కాంగ్రెస్ పార్టీ తరుపున అడుగుతున్నామనీ జిలాని భాష ప్రశ్నించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని తప్పుడు హామీలు ఇచ్చిన మోడి మాట తప్పారని, నిరుద్యోగులు ఉపాధి లేక పిచ్చివారై రోడ్ల పై తిరుగుతూ, కుటుంబాలను పోషించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రత్యేక హోదపై గతంలో ఇదే చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు మాయమాటలు చేప్పి మోడి ఇచ్చిన కమీషన్ కు అమ్ముడు పోయి ప్రజా హక్కులను తాకట్టు పేట్టారు. జిల్లాలో ఎ ఒక్క ప్రాజెక్ట్ పూర్తీ కాకపోవటం వలనే నేడు ఈ ప్రాంతం వలస వెళ్లే పరిస్థితి వచ్చిందని అన్నారు. విద్యాసంస్థలు అభివృద్ధి చేయ్యాలని వాల్మీకులకు ఎస్టీ హోద అంశాన్ని నేర్వేర్తించాలని అన్నారు. కావున ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయ్యని మోడి గోబ్యాక్ అని నినాదిస్తూన్నామం మని మహేంద్ర నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్,ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్,యూత్ కాంగ్రెస్ నాయకురాలు రాజేశ్వరి, బస్తిపాడు దస్తగిరి మొదలగు వారు పాల్గొన్నారు

## ఏపీ గేమ్ ఛేంజర్ గా డేటా సెంటర్

**ఎమ్మెల్యే వసంత!**



**జి.కొండూరు:( అక్టోబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. .విశాఖ పపట్నం లో ఒకటి గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ సంస్థ గూగుల్ తో ఒప్పందం కుదుర్చుకోవడం ఏపికి మరో గేమ్ ఛేంజర్ అవుతుందని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఢిల్లీ నుంచి ఉండవల్లి తిరిగి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుని, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ని వారి నివాసం వద్ద ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, సహచర ఎమ్మెల్యేలు మంగళవారం కలిసి,ఏపీకి గూగుల్ సంస్థను తీసుకొచ్చేందుకు కృషి చేసిన వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ....మన దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదేనన్నారు. సుమారు 15 బిలియన్ అమెరికా డాలర్లతో గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోవడం ఒక చారిత్రక ఘట్టమన్నారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యకలాపాలు ఆరంభిస్తే భారతదేశ ఏఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందుతుందన్నారు. సీఎం చంద్రబాబు దిశా... నిర్దేశంలో, ఐటీ – ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో, కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీలో ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే హైటెక్ సిటీతో నాడు ప్రపంచ పటంలో హైదరాబాద్ పేరు మార్మోగించిన సీఎం చంద్రబాబు నాయుడు,నేడు విశాఖలో గూగుల్ కంపెనీ రాకతో నవ్యాంధ్ర పేరు మార్మోగే విధంగా చరిత్ర సృష్టించనున్నారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

## జీవాల సంతలో వ్యాపారస్తులకు రైతులకు అన్నదాన వితరణ

**మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్. ఎండి. షేక్ షఫీ నాయక్‌లి**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గార్ల సహకారం తో**



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 14,( ప్రజా జ్యోతి)** మంగళవారం నాడు లక్కిరెడ్డి పల్లె మార్కెట్ యార్డ్ లో జరిగిన సంతకు వచ్చే రైతులకు వ్యాపారస్తులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారం తో అన్నదాన వితరణ కల్పించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ .ఎండి షఫీ నాయక్ ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 1980 నుంచి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీలకు కేటాయించడం , మరొకసారి కూటమి ప్రభుత్వం పేదల బలహీన వర్గాల చెందిన ప్రభుత్వమని , సంతకు వచ్చే ప్రతి ఒక్క వ్యాపారస్తులకు మూడు నెల ఎలాంటి రుసుము చెల్లించిన అవసరం లేదని నెలలో ప్రతి మంగళవారం , సంత జరుగుతుందని , రైతులకు వ్యాపారస్తులకు , తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, మల్లికార్జున నాయుడు , మస్తాన్, మహమ్మద్ అలీ, టిడిపి కార్యకర్తలు, వ్యాపారస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఆరు మండలాల కన్వీనర్లతో సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16 వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా, ఆళ్లగడ్డ తాలూకాకు కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, కో కో ఆర్డినేటర్ బుచి రాంప్రసాద్ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, రెగ్యులర్ అబ్జర్వర్ పీవీ పవన్ కుమార్ రెడ్డి, మంగళవారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో, టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ , యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తో, ఆళ్లగడ్డ తాలూకా 6 మండలాల కన్వీనర్లతో సమావేశంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని చర్చించడం జరిగింది. అనంతరం సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్,యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు కి, మరియు బూచి రాంప్రసాద్ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కి, ఆళ్లగడ్డ అబ్జర్వర్ పివి పవన్ కుమార్ రెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో మోదీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**౦ టీడీపీ, బీజేపీ, జనసేన పిలుపు**



**ప్రజా జ్యోతి ఆలూరు** రాబోయే 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరగనున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి బహిరంగ సభను ఘనవిజయం చేయాలని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర బీసీ చేనేత మంత్రి సబితా, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల టీడీపీ బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి ఇంచార్జిలు, బీజేపీ, జనసేన నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు నాగరాజు హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ నాయకులు జీఎస్టీ తగ్గింపు వల్ల కేంద్రానికి రూ. 2 లక్షల కోట్లు ఆదాయం తగ్గినా, ప్రజా సంక్షేమం దృష్ట్యా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కూటమి నాయకులదేనని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారని, సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల అనంతరం ప్రధాని మొదటిసారిగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు పర్యటన చేస్తున్నారని, పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన లక్ష్యాన్ని మించి జనసమీకరణ జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నందవరం మండలానికి 60 మంది కొత్త ఉపాధ్యాయులు నియామకం

**హర్షం వ్యక్తం చేసిన మండల తెదేపా నాయకులు: కాసిం వలి**



**నందవరం అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):**మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం 60 మంది కొత్త ఉపాద్యాయులను కేటాయించడం ఎంతో హర్శించదగ్గ విషయమని మండలం తెదేపా నాయకులు మండల అధ్యక్షులు కాసిం వలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే బివి జగనేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మా నందవరం మండలనికి 60 మంది కొత్త ఉపాద్యాయుల ను కేటాయించడంఎంతో హర్శించదగ్గ విషయమని ఇది కూటమి ప్రభుత్వం యొక్క విజయమని అన్నారు.

## మహిళల రక్షణకే నారీశక్తి యాప్

**– ప్రతీ ఒక్కరూ నారీశక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండాలి**

**– సోషల్ మీడియా పై అప్రమత్తంగా ఉండాలి**

**– ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళల రక్షణ కొరకే నారీ శక్తి యాప్ రూపొందించడం జరిగిందని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు. పొందూరు మండలం కేజీబీవి పాఠశాల లో నారీ శక్తి ,సంకల్పం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు , మహిళలు సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ , ట్విట్టర్ లలో వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. వీటితో పాటు నారీ శక్తి యాప్ పై , మహిళల కొరకు ఉన్న చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటను తలపిస్తున్న పిచ్చి మొక్కలు..

**పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు..**

**వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు..**



**చాగలమర్రి , అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రమైన చాగలమర్రిలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పంటను తలపించే విధంగా ఉన్నాయి. పాములు, వివిధ రకాల విషపూరిత పురుగులు పిచ్చి మొక్కల్లో ఉన్నాయని రైతులు తెలిపారు. ప్రభుత్వం ఒక వైపు వ్యక్తిగత పరిశుభ్రత కలిగి, పరిసరాల పరిశుభ్రత కూడా కలిగి ఉండాలని స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తుండగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నట్టు రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థి సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కండి

**ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లాకార్యదర్శి సురేంద్ర. సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర**




**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సురేంద్ర అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని గత ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్మెంట్ తల్లుల ఖాతాల్లో వేసి విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురి చేశారని కూటం ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయడం వహిస్తుందని ఈ సంవత్సరం అకాడమీ ఇయర్లో ఇంకా ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ ఇలా ఖాతాలో వేయకుండా జాప్యం చేయడంతో కాలేజీల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులతో ఫీజులు వసూలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని వెంటనే సంబంధిత కాలేజీల్లో ఫీజు రియంబర్స్మెంట్ జమపరిచి విద్యార్థుల పైన విద్యార్థి తల్లిదండ్రుల పైన భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. పత్తికొండ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ పత్తికొండ ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఏ. జోష్ణ కుమారి, ఏ. విష్ణువర్ధన్, ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా సోమేశ్ సహాయ కార్యదర్శిగా కే. శివ, పి. విష్ణు, కే. నరేంద్ర, నాగరాజు, లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం. ధర్మ తేజ, వినయ్ కుమార్ ఆచారి ఉదయ్ భరత్, ఎస్. తరుణ్, అరవింద్, దస్తగిరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. నాగరాజు, కే. శివ, ఎం. ప్రభాస్, జె. వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సమూలమైన మార్పులు


**వల్లూరు భీమలాపురం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**



**పోడూరు /ఆచంట అక్టోబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ప్రభుత్వం విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటుందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం వల్లూరు భీమలాపురం గ్రామాల్లో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన సమావేశాలలో పాల్గొని ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీచర్ పోస్టులు భర్తీ చేసామని అలాగే ప్రతి ఏటా కూడా డీఎస్సీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కూ టమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పింఛన్ల పెంపు అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. వల్లూరు గ్రామంలో స్మశాన వాటికల అభివృద్ధి తాగునీరు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. భీమలాపురంలో అధ్వానంగా ఉన్న ఏటి గట్టు రూ 12 లక్షలతో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి భీమలాపురం సర్పంచ్ గుబ్బల మాధవరావు, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసు, తహసిల్దార్ జి కనకరాజు ఎంపీడీవో కృష్ణమోహన్ వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు, పరిశుభ్రతలో మేటిగా నిలపాలి.

దేవాలయం లోపల, వెలుపల పూర్తిగా ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా పాటించాలి .
కార్తీక మాసంలో అలంకరణలు పండుగ శోభ ఉట్టిపడేలా ఉండాలి.
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**పోడూరు, అక్టోబర్14, ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఈనెల 22న ప్రారంభం కానున్న కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పంచారామాలలో ప్రసిద్ధిగాంచిన క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఏ విధమైన లోటుపాట్లకు తావులేని విధంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎక్కడ అపరిశుభ్రత అనే మాట లేకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు, షామియానాలు ఏర్పాటుతోపాటు, ఆలయమునకు, రాజగోపురమునకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ, పువ్వుల అలంకరణలు ప్రత్యేక శ్రద్ధతో చేయాలని సూచించారు. విఐపి లకు ప్రత్యేక దర్శనం కొరకు ఒక సమయాన్ని కేటాయించి భక్తులకు ఇబ్బంది కలగన విధంగా ఆ సమయంలో మాత్రమే దర్శనాన్ని కల్పించేలా చూడాలన్నారు. భక్తులకు ప్రసాదాలు, నిత్య అన్నదానం కార్యక్రమాలను సాధారణ రోజుల కంటే ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము 3.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు దేవాలయం తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లను పక్కాగా ఏర్పాటు చేయడంతో పాటు, చిన్నపిల్లలకు పాలును కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్తీక మాసంలో అవసరమైతే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భక్తులకు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తోపుడు బండ్లు, కొబ్బరికాయ కొట్లు నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. చివరిగా భక్తులు తెలియజేసిన పలు సూచనలు, సలహాలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్ స్వాగతం పలకగా, వేద పండితులు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాల మధ్య అంతరాలయాని కి తోడుకుని వెళ్లారు. ప్రధాన అర్చకులు కిష్టప్ప, అనిల్ జిల్లా కలెక్టర్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆశీర్వాచన మండపం నందు వేద పండితులు వేదమంత్రాల తో ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు అయ్యవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్టీవో దాసిరాజు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి వి.హరి సూర్య ప్రకాష్, దేవస్థానం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ మీసాల రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, దేవాలయాల తనిఖీ అధికారి వి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.దుర్గా కిషోర్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ విద్యార్థిని. విద్యార్థులకు వసతి భవనం ఏర్పాటుపై జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే కు విద్యార్థులు వినతి పత్రం అందజేసిన స్పందనశూన్యం ఉద్యమానికి సిద్ధం

**అనంతగిరి మండలం. అక్టోబర్ 14. ప్రజా జ్యోతిని న్యూస్. రిపోర్టర్ శంకర్.** సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థి. విద్యార్థినులకు వసతి భవన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. కాలేజీ ప్రారంభం మొదలుకొని నేటి వరకు ప్రభుత్వం వసతి భవనం ఏర్పాటు చేయకపోవడంవిచారకరం వసతి భవన సమస్యపై రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్. స్థానిక ఎమ్మెల్యే మత్స్యలింగం. స్థానిక అధికారులు ఇతర ప్రజాప్రతినిధులకు విద్యార్థిని.విద్యార్థులు లిఖితపూర్వకంగా వినతి పత్రాలు అందజేసిన ఫలితం కనిపించకపోవడంతో జై భారత్ పార్టీ ఆధ్వర్యంలో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమం. నిరసన చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు పార్టీ ప్రతినిధి చంటిఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యమానికి విద్యార్థి సంఘాల నాయకులు. ప్రజా ప్రతినిధులు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సిటీ మెడికల్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ లో ఉచిత వైద్య శిబిరం.

డా,స్నేహ డా,హేమంత్ కుమార్ డా,దినేష్ చైతన్య రాజు వీరి ఆధ్వర్యంలో






**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 14** ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సిటీ మెడికల్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్. కర్నూలు నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో గడియారం హాస్పిటల్ దగ్గర బాబర్ లస్సి ఎదురుగా సీనియర్ వైద్యులు స్నేహ, హేమంత్, దినేష్ చైతన్య రాజులు కలిసి పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం అందించారు, అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు స్నేహ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు తమ వంతుగా శిబిరం నిర్వహించడం జరిగిందని అనేకమందికి అనారోగ్య సమస్యల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ మందులను పంపిణీ చేశారు.. అత్యవసర పరిస్థితిలోనూ 24 గంటలు అందుబాటులో ఉంటామని తెలియజేశారు ఈ ఉచిత వైద్య శిబిరమే కాకుండా ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

# కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి.






ఏపి కౌలురైతుల సంఘం డిమాండ్.

**పోడూరు, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** భూయజమానుల సంతకంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంటనమోదు కౌలురైతుల పేరున చేసి దాని ఆధారంగా పెట్టుబడిసాయం వెంటనే ఇవ్వాలని, రిజర్వుబ్యాంక్ నిబంధనలు ప్రకారం ప్రతీ కౌలురైతుకి రూ 2 లక్షల పంటరుణం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆచంట తహాశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏపి కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉందుర్తి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ. జిల్లాలో వ్యవసాయం 80 శాతం కౌలురైతులే సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వం తెచ్చిన కౌలుచట్టం ప్రకారం ఒప్పంద పత్రంపై భూయజమానులు సంతకం పెట్టేందుకు అంగీకరించడంలేదన్నారు. దీంతో గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడంతో పంటలు పండిస్తున్న కౌలురైతులకు ప్రభుత్వ రాయితీలు అందక తీవ్రంగా నష్టపోతున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగన్ తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి కొత్త కౌలు చట్టాన్ని తెస్తామని హామి ఇచ్చిందని తెలిపారు. నూతన కౌలుచట్టాన్ని తయారు చేసినా ఆచట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ పాత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పంటకు పెట్టుబడిసాయం రూ 20 వేలు కౌలురైతులకు ఇస్తామని హామి ఇచ్చిందని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు పంటలు పండిస్తున్న కౌలురైతులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు జిల్లాలో పంటలు పండించి ప్రజలకు ఆహార ధాన్యాలు అందిస్తున్న కౌలురైతులు మారిన వ్యవసాయ పరిస్థితుల్లో కౌలు, పంటకు పెట్టుబడి నిమిత్తం లక్షలాది రూపాయలు ప్రైవేటు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కట్టి నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్న కౌలురైతులకు పంటరుణాలు అందడంలేదన్నారు రిజర్వుబ్యాంక్ నిబంధనలు ప్రకారం ప్రతీ కౌలురైతుకి 2.లక్షల రూపాయల పంటరుణం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కౌలురైతుల సమస్యలు వెంటనే జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆచంట తహశీల్దార్ జి.కనకరాజుకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సఘం నాయకులు, కౌలురైతులు కేతా పూర్ణారావు, కొండేటి సత్యనారాయణ,పుచ్చకాయల నాగరాజు, పి.మోహన్, గుడిపూడి వెంకటేశ్వరరావు, వీ.బాలరాజు, గెద్దాడ శ్రీనివాస్, మామిడిశెట్టి సురేష్, మట్టా చంటి,ఎ. సత్యనారాయణ దొడ్డా సుబ్బారావు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం అంటున్న ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు.



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 14** కర్నూల్ లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నామని ముందు ముందు పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మురారి శంకరప్ప, కె.వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల అధినేత కె.వి.సుబ్బారెడ్డిలు తెలిపారు. ఈరోజు కర్నూలు నగరంలోని బుధవార పేట ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు,పెన్నులు ప్లేట్స్ గ్లాసులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శ్రీనివాస్ గంగాధర్ రెడ్డి, రామకృష్ణ నటరాజ్ తిరుపతి సాయిలు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు ప్రజా రవాణా పై సమీక్షించిన మంత్రులు





**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 14** కర్నూలులో ఈనెల 16న జరగనున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభకు సంబంధించి ట్రాన్స్ పోర్ట్ ఏర్పాట్లను మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి కుమార్,రాంప్రసాద్ రెడ్డి సమీక్షించారు.కర్నూలులోని రాగమయూరి గ్రీన్ హిల్స్ లో ప్రధాని మోదీ పాల్గొనే ఈ సభకు 4 లక్షలమంది జనం వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీగా జనం తరలి రాబోతున్న సందర్భంగా ట్రాన్స్ పోర్ట్ వ్యవహారాల పై మంత్రి నారాయణ బృందం ప్రత్యేక దృష్టి పెట్టింది. సభకు వచ్చేవారిని సురక్షితంగా తీసుకొచ్చి క్షేమంగా తిరిగి తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.సభా ప్రాంగణం వద్ద నియోజకవర్గాల వారీగా వాహనాలకు ప్రవేశం, పార్కింగ్ స్థలం కేటాయించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు.వాహనాల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించాలని అధికారులకు మంత్రులు సూచించారు.పోలీస్ శాఖ,రవాణా శాఖ సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పూర్తి చేయాలని,సభను విజవంయం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్షలో కడప జోన్ ఆర్టీసీ ఈడీ చంద్రశేఖర్, రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు,డీటీసీ శాంతకుమారి, ఆర్టీఓ భరత్ చరణ్, ఎంవీఐలు మధుసూదన్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# పూటకో పార్టీ మార్చే మీరు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం

: మండల తెదేపా నాయకులు

**నందవరం అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ):** పూటకో పార్టీ మార్చే మీరు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని మండల తెదేపా నాయకులు, మండల అధ్యక్షులు కాశీం వలి, రైస్ బిల్ నారాయణరెడ్డి,చిన్ని రాముడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రభుత్వం పై విమర్శలు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం నరా అయింది. రైతులు ఈరోజు గుర్తుకు వచ్చారా మురహరిరెడ్డి.గురురాఘవేంద్ర ప్రాజెక్టు గురించి తెలుసుకొని మాట్లాడండి వైసీపీ నాయకులారా మీకు రైతుల గురించి కానీ నీళ్ల గురించి కానీ అవగాహనా లేదు,ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గారికి ఇన్ చార్జ్ వస్తుందని భయంతో మీరు రైతుల మీద కపట ప్రేమ చూపిస్తున్నారు.రైతుల మీద నిజంగా ప్రేమ ఉంటే 15 సంవత్సరాలుగా రైతుల కోసం ఏం చేశారు బుట్ట ప్రతూల్, మురహరి రెడ్డి చెప్పండి. బుట్ట ప్రతూల్ గారు మీ ఇన్ చార్జ్ పోతుందని ఈరోజు మాట్లాడుతున్నారా,ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత సంవత్సరం నరా కాలంలో రైతుల కోసం ఏం చేశారు చెప్పండి. మీరు వైయస్ జగన్ దృష్టిలో పడటం కోసం మాపై విమర్శలు చేస్తున్నారు. నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారు ప్రజలకు చెప్పండి. రైతులను మోసం చేసేందుకు ప్రతి రైతుకు తాలూక మొత్తం ఉచితబోర్లు వేయిస్తామన్నారు వేయించారా, గర్ల్స్ హైస్కూల్లో స్కూలు మొత్తం టాప్ వేయిస్తామని తరువాత మాట మార్చి బాత్రూం కట్టిస్తాం. ఇంకుడు గుంతలు తీస్తామని పూటకో మాట మాట్లాడే వాళ్ళ వేము కాదండి మీరేఅని అన్నారు.లిక్కర్ గురించి మీరు మాట్లాడతారా లిక్కర్ స్కాం, గంజాయి ఎమ్మిగనూరు మొత్తం సరఫరా చేసిన బ్యాచ్ తో మీరు రాజకీయం నడుపుతున్నారు.ప్రభుత్వ సంస్థలకు అప్పులు కట్టకుండా ఇక్కడకి వచ్చి అవి చేస్తాం ఇవి చేస్తాం అనిచెప్పడం క్యారెక్టనా, గవర్నమెంట్ ఆస్తులను నెలమట్టం చేసి ఆరోజు కేశవరెడ్డిని పట్టుకొని కేసు మాఫీ చేసుకొని ఈరోజు ఇంకొక్క దగ్గరికి



వెళ్లిన వారు కూడా మాట్లాడాతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది. వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీలు తెలుగుదేశంలో చేరారని అక్కస్సు తో విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

# స్వర్గీయ అక్కలనాయుడు మాస్టారు సేవలు చిరస్మరణీయం

- యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్ర శేఖర్ రావు
- మాస్టారు తృతీయ వర్ధంతి వేడుకల్లో నివాళులు అర్పించిన క్లబ్ సభ్యులు



**పొందూరు , జ్యోతి న్యూస్ :** యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు, మార్గదర్శకులు, దిశానిర్దేశకులు , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మికుల, కర్షకుల సమస్యల పోరాట యోధులు, పొందూరు ప్రజలందరి ఆత్మ బంధువు, నిగర్వి, నిరాడంబరులు, నీతి-నిజాయితీలకు చిరునామా అయినటువంటి స్వర్గీయ అక్కలనాయుడు మాస్టారు సేవలు ఎన్నటికీ చిరస్మరణీయం అని యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్ర శేఖర్ రావు పేర్కొన్నారు. అక్కలనాయుడు మాస్టారు తృతీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో పైడితల్లి అమ్మవారి ఆలయ సమీప ప్రాంగణంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కలనాయుడు మాస్టారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గుడ్ల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ కుల ,మత ,ప్రాంతీయ రాజకీయ విభేదాలు లేకుండా ఎవరికి ఏ సమస్యలు వచ్చినా, వాటిని క్షణంలో తీర్చే రాజకీయ చతురత కలిగిన వ్యక్తి అక్కలనాయుడు అని కొనియాడారు. పొందూరు గ్రామ పెద్ద, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల స్నేహశీలి, జిల్లా బి.ఎం.ఎస్ సంస్థ అధ్యక్షులు, ఉపాధ్యాయ ఉద్యమాలలో , విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై పోరాడిన ఆయన తీరు ప్రతీ ఒక్కరికి ఆదర్శదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ క్లబ్ సభ్యులు ,ఉపాధ్యాయులు , వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలు కార్మికులు , శ్రామిక సోదరులు , శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం దందాను అరికట్టాలి.







తక్షణం సిబిఐ దర్యాప్తు జరగాలని డిమాండ్.

మాజీమంత్రి శ్రీరంగనాథరాజు.

**పోడూరు, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** నకిలీ మద్యం దందాను అరికట్టాలని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పు పాలెం పార్టీకార్యాలయంలో మంగళవారం నకిలీ మద్యం పై నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆచంట నియోజకవర్గంలోని ఆచంట మండల ఎమ్మార్వోకి రాష్ట్రంలో నకిలీ మద్యం దందాను అరికట్టాలని పార్టీ నాయకులతో ను, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ సందర్భంగా ముఖ్యమైన అంశాలను ప్రస్తావించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ మరియు సరఫరా ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ మద్యం దందాపై సిబిఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లా మొలకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం తయారీ యంత్రాలు, స్పిరిట్ డ్రములు, బాటిళ్లు, మూతలు పట్టుబడటం దందా ఎంత విస్తృతంగా జరుగుతోందో వెల్లడిస్తోందన్నారు. గత కొన్ని నెలలుగా విజయవాడ, ఏలూరు, పరవాడ తదితర ప్రాంతాలలోనూ నకిలీ మద్యం తయారీ వెలుగులోకి వచ్చిందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 421 మంది నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయారని వార్తలు చెబుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధానాలు పారదర్శకంగా ఉన్నాయని గుర్తుచేశారు. జగనన్న ప్రభుత్వంలో పారదర్శకంగా లిక్కర్ విధానం అమలైందని, ప్రభుత్వం స్వయంగా మద్యం దుకాణాలు నడపడం వల్ల నియంత్రణ సాధ్యమైందని వివరించారు. మద్యం విక్రయ వేళలు తగ్గించడం, పాస్‌లను మూడో వంతుకు తగ్గించడం, పర్మిట్ రూములు మరియు బెల్టు షాపులను రద్దు చేయడం జరిగిందన్నారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం రాగానే ఈ విధానాలు రద్దు చేసి, ప్రైవేటు వారికి వైన్ షాపులు కేటాయించడం, పర్మినెంట్ రూములకు అనుమతులు ఇవ్వడం, బెల్టు షాపులు మళ్లీ తెరవడం జరిగిందని విమర్శించారు. దీని ఫలితంగా రాష్ట్రంలో మద్యం మాఫియా పెరిగి మహిళల భద్రత ప్రమాదంలో పడిందని తెలిపారు. టిడిపి నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణ ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన నకిలీ మద్యం వ్యవహారంలో అధికార టిడిపి పార్టీ నాయకుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తంబళ్లపాలెం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, అతని బావమరిది గిరిధర్ రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు అనుచరుడు జనార్ధన్ రావు లు ఈ దందాలో భాగమని తెలిపారు. జయచంద్రారెడ్డి తన ఎన్నికల అఫిడవిట్లో ఆఫ్రికాలో డిస్టిలరీలు ఉన్నట్లు ప్రకటించారని, అదే నకిలీ మద్యం వ్యాపారానికి మూలమైందని పేర్కొన్నారు. ఈ నకిలీ మద్యం ద్వారా ఒక్క ఏడాదిలోనే సుమారు రూ.5,280 కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. సిబిఐ దర్యాప్తు తప్పనిసరి ఈ వ్యవహారంలో ఉన్న వాస్తవాలు బహిర్గతం కావడానికి సిబిఐ దర్యాప్తు అవసరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యం దందా ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో జరుగుతోందని పేర్కొన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వైన్ షాపులు, పర్మినెంట్ రూములు, బార్లు, బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు జరపాలని సూచించారు. దీని వెనుక ఎంత పెద్ద వారైనా ఉన్నా వారిని అరెస్ట్ చేయాలని, నకిలీ మద్యం వల్ల మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మద్యం షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలను రద్దు చేయాలని, మద్యం విక్రయాలను మళ్లీ ప్రభుత్వమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లాగే మద్యం విక్రయ వేళలను తగ్గించాలని కూడా సూచించారు. నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమలా మార్చి, బెల్టు షాపుల ద్వారా విక్రయాలు పెరిగాయని, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కల్తీ మద్యం, పర్మిట్ రూములు, బెల్టు షాపులను తక్షణమే అరికట్టాలని పిలుపునిచ్చారు. నకిలీ మద్యం పై ఆచంట ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు,ఉప సర్పంచులు, గ్రామ పార్టీ కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 16 న కర్నూలు లో ప్రధానమంత్రి పర్యటన

వాహనాలకు ట్రాఫిక్ మళ్ళింపు.

కర్నూలు జిల్లా ప్రజలు సహకరించాలి...

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబరు 14** కర్నూలు అక్టోబర్ 16 వ తేది న భారత ప్రధానమంత్రి గారు కర్నూలుకు విచ్చేస్తున్న సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కర్నూలు మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు ఈ క్రింద విధంగా ఉంటుంది. కడప నుండి కర్నూలు మీదుగా హైదరాబాదు వైపుకు వెళ్లే వాహనాలు. పాణ్యం, గడివేముల,మిడ్తూరు, బ్రాహ్మణ కొట్కూరు, కోల్లబాపురం, పూడూరు, అలంపూర్ బ్రిడ్జి,అలంపూర్ చౌరస్తా నుండి హైదరాబాదు వైపు వెళుతాయన్నారు. కడప నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలు. పాణ్యం,మిడ్తూరు, నందికొట్కూరు, కోల్లబాపురం, పూడూరు,అలంపూర్ బ్రిడ్జి, అలంపూర్ చౌరస్తా నుండి కర్నూలు కు చేరుకుంటాయన్నారు. నంద్యాల నుండి బెంగళూరు వైపు వెళ్ళే వాహనాలు. పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల,డోన్,బెంగళూరు పాణ్యం ,తమ్మరాజుపల్లె, బేతంచెర్ల, డోన్,బెంగళూరు సోమయాజుల పల్లె,బేతంచెర్ల, డోన్,బెంగళూరు శ్రీశైలం నుండి కర్నూలు రోడ్డు ఆత్మకూరు నుండి అనంతపురం వైపు వెళ్ళు వాహనాలు ఆత్మకూరు -బండి ఆత్మకూరు, పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్, అనంతపురం మీదుగా వెళతాయి. ఆత్మకూరు నుండి బళ్ళారి వైపు వెళ్ళు వాహనాలు ఆత్మకూరు -బ్రాహ్మణ కొట్కూరు, కోల్లబాపురం, పూడూరు, ఆలంపూర్ బ్రిడ్జి ఆలంపూర్ చౌరస్తా, శాంతినగర్,బళ్ళారి మీదుగా వెళతాయి. అనంతపురము నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలు. గుత్తి-జొన్నగిరి,తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, మంత్రాలయం, మాధవరం, రాయచూరు, హైదరాబాదు మీదుగా వెళతాయి. గుత్తి,జొన్నగిరి,తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, ఎమ్మిగనూరు,నందవరం, నాగలదిన్నె, ఐజ,హైదరాబాదు మీదుగా వెళతాయి. అనంతపురం నుండి నంద్యాల వైపు వైపు వెళ్ళు వాహనాలు. అనంతపురము, ప్యాపిలి, ఎన్.రాచర్ల, బనగానపల్లె,పాణ్యం, నంద్యాల డోన్ -బనగానపల్లె,నంద్యాల మీదుగా వెళతాయి. బళ్ళారి నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలు. ధనాపురం క్రాస్ -ఆదోని, మాధవరం, రాయచూరు, హైదరాబాదు ఆదోని సిరిగుప్ప చెక్ పోస్టు - ఆదోని, ఎమ్మిగనూరు, నందవరం, నాగలదిన్నె, ఐజ,శాంతినగర్ ఉల్చాల వై జంక్షన్ -ఎల్కూరు బంగ్లా,విష్ణు టౌన్ షాపు, సంతోష్ నగర్ మీదుగా వెళతాయన్నారు. నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలు. తమ్మరాజుపల్లి, బేతంచెర్ల, డోన్, కర్నూలు తమ్మరాజుపల్లి,కాల్వబుగ్గ, ఎంబాయి,



రామళ్లకోట, వెల్దుర్తి, కర్నూలు మీదుగా వెళతాయన్నారు. ఓర్వకల్లు నుండి హైదరాబాదు వైపు వెళ్ళే వాహనాలు. ఓర్వకల్లు కన్నమడకల, చౌట్కూరు, కడుమూరు, మిడ్తూరు, నందికొట్కూరు, హైదరాబాదు పూడిచెర్ల, కేతవరం, గార్గేయపురం ,బ్రాహ్మణ కొట్కూరు, హైదరాబాదు ఎల్లమ్మగుడి, పడిదెంపాడు, పూడూరు, ర్యాలంపాడు, ఆలంపూరు మీదుగా వాహనాలు వెళుతాయన్నారు. అలాగే చాలా చోట్ల కార్యక్రమం ముగిసేంత వరకు లారీలు మరియు ఇతర భారీ వాహనాలు ఉదయం 8.00 నుండి రాత్రి 9.00 గంటల వరకు ఆపివేయబడును. కావున కర్నూలు పట్టణం మీదుగా ప్రయాణం చేయదలచిన వారు పై తెలిపిన ట్రాఫిక్ మళ్లింపు ను దృష్టిలో ఉంచుకొని పోలీసువారికి సహకరించవలసిందిగా కర్నూలు జిల్లాఎస్.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్.గారు తెలిపారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చిన రాముడు ఐఏఎస్



**తాళ్లపూడి, అక్టోబర్14, ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ ను నూతనంగా ఎస్సీ కమిషన్ సెక్రటరీగా నియమితులైన చిన రాముడు ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కమిషన్ యొక్క విధి విధానాల గురించి ఇరువురు చర్చించుకున్నారు.గతంలో చిన రాముడు తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేశారు

## నకిలీ మద్యం పై వైఎస్సార్‌సీపీ నిరసన





**అన్నవరం అక్టోబర్ 14 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆచంటలో నిరసన ర్యాలీ జరిగింది. తూర్పుపాలెం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి ఆచంట ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించిన ఈ నిరసన ర్యాలీకి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు ఆచంట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రివర్యులు చెరుకువాడ రంగనాథ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్లు, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రైల్వే కోడూరు అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ఉద్యాన పంటల సాగును మరింత ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం, బి కమ్మపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని వెంకటేష్ ప్రసాద్, బాబు నాయుడు, ఇతర రైతుల మామిడి, బొప్పాయి,అరటి, నన్నారి పంటను రైల్వే కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్ తో కలిసి పరిశీలించిన చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు సంబంధించి ఇక్కడ ఉన్న మామిడి, బొప్పాయి,అరటి,నన్నారి తోటలను పరిశిలించి వెరైటీస్ ఎలా ఉన్నాయి. ధరలు ఎలా ఉన్నాయి మరియు ఇతర సమస్యలు ఏమి అయిన ఉన్నాయా తదితర విషయాలను రైతులకి ఏదైనా ప్రత్యేకమైన సమస్య ఉందా అని అడగగా తైవాన్ రెడ్ లేడీ వెరైటీ విత్తనాలు కొరత ఉందని రైతులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు . పండించిన పంటల్లో వచ్చిన కాయలు గతం లో ఏ ధర కు అమ్మినారు ఇప్పుడు ఏ ధర కి అమ్ముతున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు తర్వాత దీన్ని ఏ విధంగా మంచిగా మార్కెటింగ్ చేసుకోవచ్చు దీని గురించి కొంచెం వివరంగా రైతులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని, మనకి ముఖ్యంగా ఇప్పుడు ఈ నియోజకవర్గంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాలను లను కొంచెం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రైతులను మార్కెటింగ్ వైపుగా మళ్లించాలని, రైతులు కూడా ఎం ఐ డి హెచ్ మిషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం ను కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని దీనిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.రైతుల నుండి వివిధ రకాల సమస్యలు సలహాలును తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించెందుకు హార్టికల్చర్ అధికారులను తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిని, తాసిల్దారు, డిప్యూటీ తాసిల్దార్, మండల హార్టికల్చర్ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com